Vol I
No. 3

18th February, 1960
(Thursday)
29th Magha 1881 S E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

PRADESH LEGISLATURE
23 NOV 960

PART II - Proceedings other than Questions and Answers.

CONTENTS

| | PAGES |
|---|---|
| Papers laid on the Table of the House · | |
| Amendment to the Madras Public Service Commission Regulations, 1950. | [ 43- ] |
| The Hyderabad Agricultural Debtors Relief Rules, 1959. | [ 44- ] |
| Calling attention to matters of urgent public importance re: Police Firing in Ayanambakam. | [ 44-46 ] |
| Government Bill: | |
| The Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1959. —Passed | [ 46-97 ] |

Note :—*at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed By Nagarjuna Printing Works, Hyderabad.
For The Director, Government Press, Hyderabad.

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[ *Part II – Proceedings other than Questions and Answers* ]

OFFICIAL REPORT

---

*Thirty-sixth day of the Ninth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

***Thursday, the 18th February, 1960.***

The House met at Nine of the Clock.

( *Mr. Speaker in the Chair* ).

[ Questions and Answers ]

(See Part I )

---

## PAPERS LAID ON THE TABLE.

### (i) *Amendment to the Madras Public Service Commission Regulations 1950.*

* *The Chief Minister (Sri D. Sanjivayya) :* I lay on the Table a copy of notification issued with G O. Ms. No. 1753 General Administration (services-A) dated the 10th December, 1959 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

*Mr Speaker :* Papers laid on the Table.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) : అధ్యక్షా, పబ్లిక్ సర్వీస్ కమిషన్ రెగ్యులేషన్సు చాలా అరుదై పోయాయి. కొనుక్కోవాలన్నా దొరకడంలేదు. సభ్యులు చదువుకొనుటకు వీలుగా లైబ్రరీలో ఒక కాపీ పెట్టడానికి ఉత్తరువులివ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : నిన్ననో, మొన్ననో చెప్పానుకదా!

## *The Hyderabad Agricultural Debtors Relief Rules, 1959*

*The Minister for Agriculture (Sri N Ramachandra Reddy)*: I lay on the Table under sub-section (3) of Section 6 of the Hyderabad Agricultural Debtors Relief (Andhra Pradesh Amendment) Act, 1958 a copy of the Hyderabad Agricultural Debtors Relief Rules, 1959 published at pages 219-243 of Rules Supplement to Part II of the Andhra Pradesh Gazette dated 6th August 1959

*Mr Speaker*: Papers laid on the Table.

## *Calling attention to matters of urgent public importance re: Police Firing in Ayanambakam*

*Mr Speaker*: The hon. Member Sri P Gopalu Reddy wants to draw the attention of the hon. Minister for Home Affairs, under Rule 74 of the Assembly Rules. It reads as follows:

"That it is seen in Andhra Prabha Daily dated 13-2-60 of an incident of firing in Ayanambakam village of Nagari Police Station limits by the Sub-Inspector against the villagers during his visit to the said village on 3rd night at 11 p. m. for investigation and arresting of some of the villagers involved in a prohibition offence and that the injured persons are admitted in the District Head quarters Hospital at Chittoor."

If the hon. Chief Minister is ready, I shall ask the hon. Member to say a few words.

*Sri D. Sanjivayya*: I am ready.

*శ్రీ పి. గోపాలురెడ్డి (తిరుత్తణి-జనరల్): అధ్యక్షా, ఆంధ్ర ప్రభలో 13వ తేదీన వచ్చిన వార్తలలో చిత్తూరుజిల్లా అయనంబాకంలో జరిగిన పోలీసు కాల్పులనుగురించి ప్రచురించబడింది. నేను అక్కడనుంచి 12వ తేదీన బయలుదేరి వచ్చాను, అక్కడ జరిగిన విషయానికి ప్రచురించిన విషయానికి—హైదరాబాదు హెడ్‌క్వార్టర్సునుంచి ప్రచురించారు—చాలా తేడా ఉంది. అక్కడ జరిగింది ఏమి? సారాయికేసులో పట్టుకోడానికి కాక, వేరే వ్యక్తిగతమైన కేసులో రాత్రి పదిన్నర గంటలకు సబ్ ఇన్‌స్పెక్టరు ప్రైవేటు జీపును తీసుకొని investigation కు

పోయినారు. అక్కడ గ్రామస్థులతో లేనిపోని పేచీలు పెట్టుకుని వారిని కొంత హింసించిన తరువాత వారు కొంత రెచ్చగొట్టబడి తగాదాలు వచ్చినప్పుడు అతడు రివాల్వరును ఉపయోగించినట్లును అందులో ఇద్దరికి గాయములు తగిలినట్లును విన్నాము హైదరాబాదు హెడ్‌క్వార్టర్సునుంచి వచ్చిన వార్త authoritative గా ఉండేటట్లు కనబడుతున్నది కాని ఏదో మసిబూసి మారేడుకాయ చేసినట్టుగా తెలుస్తున్నది కాబట్టి దీనిని విశదీకరించవలసినదిగా మంత్రిగారిని కోరుచున్నాను.

*శ్రీ డి సంజీవయ్య — అధ్యక్షా, ఇది హైదరాబాదు హెడ్‌క్వార్టర్సునుంచి వచ్చినా ఎక్కడనుంచి వచ్చినా, న్యూస్ పేపర్సులో వచ్చినది అంతా కరెక్టు అను కోవడము మంచిదికాదేమో. ఏమైనా, అసలువిషయాలు తెలుసుకోవలసివచ్చి డిపార్టు మెంటల్ ఆఫీసర్సుద్వారా రిపోర్టులు తెప్పించినాము దీనివల్ల తేలినది ఇది; అయినం బాకం అనే గ్రామంలో Sections 147–224 I. P. C. క్రింద కేసులు జరిగిఉండగా వాటిని investigate చేయడానికి ఒక జీపులో 8-2-60 వ తేదీన 10-20 p. m అనగా రాత్రి పదిగంటల ఇరవై నిముషాలకు సబ్ ఇన్‌స్పెక్టరు నగరి పోలీసు స్టేషనునుంచి ఇద్దరు కాన్‌స్టేబుల్సుతో వెళ్ళినాడు. వెళ్ళిన తరువాత అక్కడ విచారణ చేసి ఇద్దరిని—రామానాయుడు కృష్ణంనాయుడు అనేటటువంటి వారిని కేసుకు సంబం ధించినవారిని అరెస్టుచేసి మూడవఆయనను అరెస్టు చేయాలనే ఉద్దేశముతో కాన్‌స్టేబుల్సు దగ్గర అరెస్టుచేసిన ఇద్దరిని ఉంచి ఇంకోచోటికి వెళ్లాడు వెళ్లిన ఆయన ఇంకో third accused ను అరెస్టుచేయడానికి ప్రయత్నంచేస్తుంటే యీలోగా గ్రామంనుంచి ఇరవై మందివచ్చి పోలీసు కాన్‌స్టేబుల్సు కస్టడీలో ఉన్న రామానాయుడు, కృష్ణంనాయుడులను దౌర్జన్యముగా విడిపించుకుని వెళ్ళిపోయినారు. సబ్ ఇన్‌స్పెక్టరు వచ్చినతరువాత మళ్ళా ఊరిలోకి వెళ్ళి వారిని identify చేసుకోడానికి ఎవరెవరు వచ్చి విడిపించుకుని పోయినారనేటటువంటి విషయం విచారణ చేస్తే పదిమందిని identify చేశారు పోలీసు కాన్‌స్టేబుల్సు. ఆ పదిమందినికూడా ఎందుకు యీ విధముగా దౌర్జన్యము చేశారని arrest చేసినాడు సబ్ ఇన్‌స్పెక్టర్. అరెస్టుచేసి పోలీసు జీపుదగ్గరకు పోయేటప్పటికి మళ్ళా ఇరవై, ముప్ఫయి మంది గ్రామంనుంచి వచ్చి రాళ్ళువేయడం, కర్రలు విసరడం కొట్టడం, మొదలుపెట్టారు. పోలీసువారికి అంత ప్రమాదమైన దెబ్బలు తగలలేదు ఈ పరిస్థితిలో సబ్ ఇన్‌స్పెక్టరు తన దగ్గరవున్న రివాల్వరును ఉపయోగించి రెండుమూడు round లు fire చేయడం జరిగింది. దానివల్ల ఎవరికీ గాయాలు తగులలేదు కాని కృష్ణంనాయుడు అనే ఆయన చిత్తూరు హాస్పిటలులో bullet దెబ్బలతో ఉన్నాడని అది యీ పోలీసుల firing వల్ల జరిగిందని అను మానంగా ఉంది. మెడికల్ రిపోర్టు ఎక్సురే ఇంకా రాలేదు. అవి వచ్చినతరువాత తేలుతుంది. మిగతా ఎవరికీ గాయాలు తగులలేదు అవి పరీక్షచెయ్యడానికి వచ్చిన

ఖోగట్టానుబట్టి తెలుస్తున్నది. ఈ విషయములో కలెక్టరు magisterial enquiry వేస్తారని ఆశిస్తున్నాము. ప్రభుత్వముయొక్క పర్మిషను తీసుకుని వేసారని అనుకుంటాను. ఆ విధంగా enquiry చేయించి న్యాయముగా విచారణ చేస్తాము.

## GOVERNMENT BILL

*The Madras Estates (Abolition and Conversion into Ryotwari) )Andhra Pradesh Second Amendment) Bill, 1959*

*శ్రీ కె వి. రంగారెడ్డి: నేను స్వయముగా కొన్ని amendments పెట్టాను. వాటిని నేను move చేస్తున్నాను. శబ్దములు printing లో పొరపాటు అయినవి. శబ్దముల మార్పుకొరకేగాని అభిప్రాయములో మార్పు ఏమీలేదు

మిస్టర్ స్పీకర్ :— అదిసరే Second reading అయినతర్వాత?

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి): నిన్న చర్చచేస్తూ గవర్నమెంటు ఒక విషయము ఒప్పుకున్నారు. Clause 3 (b) లో 5వ line లో "Tribunal against the decision and finding within two months" అనే చోట "Or such further time as in its discretion allow" అని సవరించవలసి ఉన్నది

మిస్టర్ స్పీకర్ :— Clause by Clause చర్చ వచ్చినప్పుడు చూస్తాం.

*Sri K. V. Ranga Reddy*: Sir, I beg to move :

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1959, be read a second time."

*Mr. Speaker*: Motion moved.

(Pause)

*Mr. Speaker*: The question is :

"That the Madras Estates Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1959, be read a second time."

The motion was adopted.

Clause 2.

*Mr. Speaker*: The question is:

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill

Clause 3.

*Sri K. V. Ranga Reddy:* Sir, I beg to move:

"In new section 9-A inserted by this clause in the opening paragraph delete the words 'was or'."

In clause (b) of new section 9-A delete the words 'Decision and'."

In sub-section (b) of new section 9-A inserted by this clause for the words 'second Amendment' substitute the word 'Amendment'."

In sub-section (b) of new section 9-A for the figure '1959' substitute the figure '1960'."

*Mr. Speaker*: Amendments moved.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— ఎందుకంటే ఇది గత సంవత్సరం అంగీకరించినప్పుడు "1959" అని పెట్టినాము. ఆ సంవత్సరం మారిపోయింది. ఈ సంవత్సరం వచ్చింది. కనుక దానిబదులు "1960" ఉండవలెనని కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"In new section 9-A inserted by this clause in the opening paragraph delete the words 'was or'."

In clause (b) of new section 9-A delete the words 'Decision and'."

The amendments were adopted.

*Mr. Speaker*: The question is:

"In sub-section (b) of new section 9-A inserted by this clause for the words 'Second Amendment' substitute the word 'Amendment'."

The amendment was adopted.

*Mr. Speaker*: The question is:

"In sub-section (b) of new section 9-A for the figure '1959' substitute the figure '1960'."

The amendment was adopted.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, Clause 3 (b) లో ట్రిబ్యునలుకు అపీలు చేసుకొనడానికి రెండు నెలలు వ్యవధి ఇవ్వబడినది, అది చాలదని నిన్న చెప్పినాము. Private Party అపీలు చేయాలంటే రెండు నెలలు మాత్రమే వ్యవధి యివ్వబడినది. ఈ క్లాజుననుసరించి ఇంకా కొంత టైము ఉండాలని ట్రిబ్యునలు ఆమోదిస్తే టైము ఇవ్వాలని నిన్న కోరినాము, దానిని గవర్నమెంటు అంగీకరించారు. Therefore, I move:

"Add the words 'or such further time as the tribunal may in its discretion 'allow' after the words against the decision and finding within two months' in clause 3 (b)."
అవి సవరించాలని కోరుతున్నాను.

*Mr. Speaker*:— Amendment moved.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— వారు చెప్పలేదు. నేను అంగీకరించలేదు.

మిస్టర్ స్పీకర్ :— వారు అంగీకరించకపోయినా సవరణను vote కు పెట్టమంటే పెడతాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— Vote కి పెట్టవలెనని కోరుతున్నాను.

*Mr. Speaker*: The question is:

"Add the words 'or such further time as the tribunal may in its discretion allow' after the words 'against the decision and finding within two months' in clause 3 (b)."

The amendment was negatived.

*Mr. Speaker*: The question is:

"That clause 3, as amended, do stand part of the Bill."

## Clause 4.

**Sri Vavilala Gopalakrishnayya*: Sir, I move:

"Add the following at the end of clause 4.

'and collected after 3 years of the enjoyment of the benefit'."

Mr. *Speaker*: Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – నా సవరణ ఉద్దేశం ఇది. గవర్నమెంటు పవరు ప్రకారం ఎస్టేటు లాండ్ ఆక్టు తయారు చేసినప్పుడు... మొట్ట మొదట నా సవరణ చదువుతాను

"And collected after 3 years of the enjoyment of the benefit" అనే మాటలు ఇపుడున్న clause 4 చివర చేర్చాలని నా సవరణ ఉద్దేశము. అప్పుడు clause 4 యీ విధముగా అర్థమవుతుంది.

"Notwithstanding anything in clause (a), in the case of wet lands whose irrigation facilities are improved by an irrigation scheme executed by the Government, they may levy additional wet assessment on such lands at such rate as they may, by order, determine having regard to the cost incurred by them in respect of such irrigation scheme and collected after 3 years of the enjoyment of the benefit."

---

అసలు irrigation schemes క్రింద పన్నులు ఎక్కువ వేయడానికి betterment tax వల్ల అవకాశాలున్నవి. దానికి కొన్ని నిబంధనలున్నవి. ఇక్కడ అది అమలు జరుగదు. అందువల్ల దీనిని తీసుకొని వస్తున్నారు. Estates ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనినా ఇంకా decide చేసి fix up చేయలేదు. Survey settlement కానందువల్ల గవర్నమెంటు ఖర్చుపెట్టి పరిష్కారము జరుగుతోంది. ప్రయోజనము వారే పొందుతున్నారు. గవర్నమెంటు దానివల్ల వచ్చే ఆదాయము తీసుకోవడము లేదు. తీసుకోవడానికి ఈ క్లాజు ఉద్దేశించబడింది అని మంత్రిగారు చెప్పుతున్నారు. ఆ ఉద్దేశముతో ఎవ్వరికీ వ్యతిరేక అభిప్రాయము లేదు. గవర్నమెంటు నిర్ణయించిన వరకు పనులు చేయడానికి రూల్సులేవు. రెవెన్యూ డిపార్టుమెంటులో తయారైన rules minor irrigation కు వర్తిస్తవి. Betterment tax ప్రకారముగా తయారుచేసిన వాటికి వర్తిస్తవి. ఇది better-

define కాలేదు కనుక భూమియొక్క తరము నిర్ణయించలేదు. Settlement final అయితేగాని తరము నిర్ణయము కాదు. ఈ పరిస్థితులలో ధరవేసి వసూలు చేయడము న్యాయముకాదు అది ప్రారంభించినప్పటినుంచి వసూలుచేయడం జరుగుతున్నది మంత్రిగారి దృష్టికి ఒక ఉదాహరణను తీసుకొని వస్తాను. గుంటూరు జిల్లాలోని మా తాలూకాలో భ్రూగొండ అనే వూరుంది. అక్కడ ప్రభుత్వము రు. 3 లక్షలు వెచ్చించి ఒక చెరువును త్రవ్వించారు. Land Revenue rules ప్రకారము betterment tax ఆ ప్రాంతములో విధించారు ఆ చెరువు construction ప్రారంభించిన రోజునుంచి ఆ tax ఇచ్చుకోవాలని అన్నారు. 11 సం॥ల తరువాత వారికి నోటీసు యిచ్చారు. ఎకరానికి రు. 15/-ల చొ॥న ఇచ్చుకోవాలని అన్నారు. రమారమి రు. 300/-ల పైన ఒక్కొక్కళ్ళు ఇచ్చుకోవలసి వచ్చింది. ఈ పన్నులన్నీ కట్టడానికి పొలము అమ్మితేగాని తీర్చలేని స్థితిలో వున్నారు. ప్రభుత్వమువారు వసూలు చేయడానికి మాకేమీ అభ్యంతరము లేదు కాని 3 సంవత్సరముల తరువాతనుంచి వసూలు చేయండి నీరు ఇచ్చినప్పటి నుంచి వసూలు చేస్తామని శ్రీ వెంకట రంగారెడ్డిగారన్నారు గవర్నమెంటు rules ప్రకారం నీరు ఇచ్చారంటే అప్పటికి నీరిచ్చినట్లు declaration వచ్చేస్తుంది. నీరు ఇచ్చినతరువాత రైతు పొలమును బాగుచేసుకోవాలి. 3 సంవత్సరాల గడువు ఇచ్చినట్లయితే రైతు పొలమును సాగులోనికి తెచ్చుకోడానికి సరిపోతుంది. కనుక ఈ సవరణను ప్రతిపాదిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : జమీన్ ఏరియాలలోని tanks కు standard fix up చేయలేదు. ఒకవేళ వారు restore చేసినారనే అనుకోండి. Restore చేసినారా లేక improve చేసినారా అనేది తెలియనే తెలియదు. అసలు restore చేసినా improvement లాగే కనపడుతూ వుంటుంది. Old schemes అన్నింటిని repair చేసినా improvement అనుకోడానికి అవకాశముంటుంది. కాబట్టి పూర్తిగా settlement అయ్యేవరకు ఈ క్లాజును implement చేయడం మంచిదికాదని నా అభిప్రాయము. ఇది అన్ని జమీందారీ ప్రాంతాలలోవున్న వ్యవహారమే. మనకందరకు తెలుసు. జమీందారుల కాలములో Revenue Register లో ఒక చెరువుక్రింద 100 ఎకరాలు ఆయకట్టు అని వ్రాసి వుంటుంది. కాని చెరువు చాల చిన్నదిగా వుండడముచేత ఆ నీరు 30 ఎకరాలకు మాత్రమే పారుతూ వుంటుంది. తరువాత కట్టను ఎత్తు చేస్తారనుకోండి. క్రొత్తగా కాలువమీద త్రవ్విస్తారనుకోండి. కాలువలు త్రవ్వించి, కట్టను ఎత్తుచేస్తే ఆ నూరు ఎకరాల ఆయకట్టుకు నీరు సరిపోతుంది. అభివృద్ధి చేశాము కనుక

additional assessment వేయవలసి వుంటుందని చెపుతారు. ఈ schemes క్రింద additional assessment వుంటుందని ఒక schedule ను prepare చేయించాలి లేకపోతే 'restored' చెరువులను 'improved' పదంక్రిందకు తీసుకొనివచ్చే అవకాశ ముంటుంది. కావున దీనిని పరిశీలించాలని కోరుతున్నాను.

*శ్రీ యస్. వెంకయ్య : జమీందారీ ప్రాంతాలలోవున్న చెరువులలోని నీరు నిర్ణయించిన మాగాణి కేగాక అదనపు ప్రాంతాలకు పారించుకొన్నా విధివిషేధాలు లేవు. అటాగ రైతులు పారించుకొనడం ప్రారంభించారు. అందువల్ల 100 ఎకరాలకు సరిపోయే నీరును, 3, 4 వందల ఎకరాలకు పారించుకొనడము జరిగింది. అలాగే ప్రభుత్వముకూడ 100 ఎకరాలు ఎక్కువగా సాగవుతుందని, వున్నదానిని మరమ్మత్తులు చేసిన సరిపోతుందని estimates తయారుచేసి, తరువాత తగ్గించి ఆ అదనముగావున్న 100 ఎకరాలు సాగవుతుందని భావించుకొన్న చెరువులుకూడ యున్నవి. ఆ estimate తగ్గించడంవలన అంతకుముందు ఆయకట్టుకుకూడ నీరు చాలని చెరువులున్నవి. మా స్వగ్రామములోనే ముందు estimate రు. 20 వేలకు తయారుచేసి అదనముగా 160 ఎకరాలకు నీరివ్వవచ్చునని అన్నారు తరువాత రు. 20 వేలను రు. 10 వేలకు తగ్గించారు. అదనము సాగవుతుందనుకొన్న 160 ఎకరాలకే గాకుండా అంతకుముందున్న ఆయకట్టుకుకూడ నీరు సరఫరా చేయలేని స్థితిలోవుంటే అదనము సాగవుతుందని ప్రభుత్వ లెక్కలలో వ్రాసుకొనడము జరిగింది. ఇలాంటి సంఘటనలెన్నో జమీందారీ ప్రాంతాలలో జరిగినవి. ఉన్న ఆయకట్టుకే నీరు చాలక భూములెండిపోతున్న పరిస్థితులలో లెక్కలాధారము చేసుకొని అదనపు సాగుఅని చెప్పి శిస్తు విధించి రైతులను పీడించడము చాల దారుణము. చెరువులు ఎండిపోయినప్పటికి, నీటి పరిస్థితిని గమనించకుండా జమీందారుల హయములో శిస్తులు దారుణముగా వసూలుచేసి రైతులను పీడించడము జరిగింది. ఏ చెరువుక్రింద ఎంత సాగు కావడానికి అవకాశముందో ముందు నిర్ణయించి, ఇంకా అదనముగా నీరు సరఫరా చేసినప్పుడే శిస్తులు విధించడము మంచిది. ముందు ప్రతి చెరువుకు ఆయకట్టును నిర్ణయించాలి. ఆ తరువాతనే అదనపు శిస్తు వసూలు చేయడానికి ప్రయత్నించవలసినదిగా కోరుతూ, తప్పక ఈ సవరణ అవసరమని మనవిచేస్తూ గోపాలకృష్ణయ్యగారి సవరణను బలపరుస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా, ఈక్లాజును ప్రభుత్వము వారు గ్రహించి ఆమోదించడం మంచిది. ఒక principle ప్రకారం నేను ఈ విషయాన్ని గురించి మాట్లాడుతాను. క్రొత్త irrigation projects కట్టి, Estates లోని చెరువులను బాగుచేసి, అదనముగా నీరు ఇచ్చినట్లు

యితే ఎక్కువ పన్ను వేయడానికి principle ప్రకారం నాకేమీ అభ్యంతరము లేదు. Estates Abolition Act క్రింద final settlement అయ్యేదాక అయినా రైతులు అతనికిచ్చే సౌకర్యాలనుబట్టి ఎంత పన్ను కట్టాలనేది నిర్ణయించ వలసి వుంటుంది Estates లో వున్న చెరువులు మరమ్మత్తు కాకుండా వున్న సంగతి మనకందరకు తెలిసినదే ఆ చెరువులను repair చేయించాలని అన్ని పార్టీలవారు, అన్ని ప్రాంతాలవారు చెపుతున్నారు. గవర్నమెంటుకూడ "మేము అన్ని చెరువులు repair చేయించలేక పోయాము చాలా ఇబ్బందిగానే వుంది ప్రయత్నము చేస్తున్నా" మని చెపుతూ వచ్చారు. రాజగోపాలనాయుడుగారు చెప్పినట్లు ఒక చెరువుక్రింద 100 ఎకరాలు ఆయకట్టు అని register అయివున్నప్పటికి మరమ్మతులు కాలేదు కనుక 30 ఎకరాలు మాత్రమే సాగవుతుంది. అభివృద్ధి చేసినప్పుడు ఆ 100 ఎకరాల ఆయకట్టు సాగు అవడమే కాకుండా అప్పుడు సాగవుతున్న 30 ఎకరాలుకూడ పండవచ్చు. కాని పండవలసిన పంట పండకపోయి రైతులు నష్టపడుతున్నా. 'మేము మరమ్మతు చేశాముకాబట్టి అదనంగా పన్నువేస్తున్నాము' అని ప్రభుత్వం చెప్పటం న్యాయంగా లేదని మనవిచేస్తున్నాను. Original Act లో కాని Principal Act లో కాని, 1948లో pass అయిన Act లో కాని సెటిల్ మెంట్ పూర్తి అయ్యేవరకూ అదనమైన పన్ను వేయకూడదని చెప్పబడింది. భూమి యొక్క సారాన్ని బట్టి, దానికిగల నీటి పారుదల సౌకర్యాలనుబట్టి, ఎటువంటి భూమి పై ఎటువంటి శిస్తువేయటం న్యాయంగావుంటుందో సైంటిఫిక్ లైన్సుమీద. సెటిల్ మెంట్ ద్వారా తెలుసుకొన్న పిదప, అటు రైతు, ఇటు ప్రభుత్వము నష్టపడకుండా, ఆలోచించి వేయాలని నేను చెబుతున్నాను. ఇప్పటికి Act చేసి, దాదాపు పది సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకూ సెటిల్ మెంట్ పూర్తి కాలేదు. నిన్న మంత్రిగారు ఇచ్చిన లెక్కలను బట్టి దాదాపు 15 వేల చదరపుమైళ్ళ జమీందారి ఎస్టేటు ప్రాంతాన్ని ప్రభుత్వం తీసుకొన్నట్లు తెలిసింది. ఆ ప్రాంతములో సర్వే పూర్తి అయినది. అదేవిధంగా ఆ ప్రాంతములో దాదాపు 10 వేల చదరపు మైళ్ళ ప్రాంతములో సెటిల్ మెంట్ కూడా పూర్తయినది. ఇంకా దాదాపు అయిదు వేల చదరపుమైళ్ళ ప్రాంతములోనే సెటిల్ మెంట్ కావలసివున్నది. ఈ ప్రాంతంలోనే దాదాపు 3, 4 వేల చదరపు మైళ్ళ ఏజన్సీ ప్రాంతంలో సర్వేపూర్తి కావలసివుంది. ఆ ప్రాంతాలలో సెటిల్ మెంట్ ఒకటి రెండు సంవత్సరాలలో పూర్తి అవుతుందని ప్రభుత్వం చెప్పుతున్నది. అక్కడ సెటిల్ మెంట్ పూర్తి అయిన పిదప మిగిలిన అన్ని అప్పులు — ఇర్రిగేషన్ సెస్ అప్పుకాని, ఎడిషనల్ సెస్ అప్పుకాని యింకా మిగిలిన అప్పులుకాని — రైత్వారీ ఏర్పాటులకు ఏ విధంగా వర్తింప చేస్తున్నారో అదే

విధంగా ఈ మాక్షను వర్తింపచేయాలి. చెఱువులు మరమ్మతుచేసి. నీటిపారుదల సౌకర్యాలు కల్పించిన ప్రాంతాలలో సెటిల్‌మెంట్ పూర్తి అయితే అక్కడ అదనమైన పన్ను వేయటానికి ఏ అభ్యంతరమూ వుండదు కాని సెటిల్‌మెంట్ పూర్తికాని ప్రాంతాలలో ఏదో చెఱువును మేము రిపేర్ చేయించాము కనుక నీటిపారుదల వసతులు కల్పించాము కనుక నీటిపన్ను అదనంగా వేస్తామని ప్రభుత్వం చెప్పటం సరైనది కాదని, అలా చేయటంవల్ల రైతులకు న్యాయంగా రావలసిన సెటిల్‌మెంట్ రేటురాకుండా అదనమైన భారం మోపబడుతుందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి కూడ నష్టంరాని విధంగా, రైతులు నష్టపడనివిధంగా వేయవలసినదని చిన్న మంత్రి గారికి చెప్పుకున్నాము. ఏ ఎస్టేటులోనైనా ఒకచెఱువునుకాని. చిన్న ప్రాజెక్టునుకాని అభివృద్ధి పరచి నీటివసతిని అదనంగా కలుగచేస్తే దానికి ఖర్చుపెట్టినడబ్బును వసూలు చేసుకొనటానికి ఈ అదనపు పన్ను వేస్తున్నామని Actలో చెప్పబడింది. "...determine having regard to the cost incurred by them in respect of such irrigation scheme" అని చెప్పారు. ఖర్చయిన దానినిబట్టి water assessment వేయటంఅనేది irrigation act కే వ్యతిరేకం. Irrigation Act క్రింద I st class sources, II nd class sources, III rd class sources మొదలైనవి పరిశీలించి పన్ను వేస్తే అదివేరేవిషయం. నీటి సదుపాయాలకు సంబంధించి ఎట్లాపన్ను వేయాలో అనంతరామన్ కమిటీలో వున్నవిషయాలను ప్రభుత్వం ఆలోచిస్తున్నది. II nd class source ను I st class source గా మార్చితే III rd class source ను II nd class or I st class source గా మార్చితే అప్పుడు అదనంగా వేయవచ్చు. అందుచేత ఇందులోవున్న wording happy wording కాదు. ఆంధ్ర ప్రాంతంలో ఏ estate లోనూ పెద్ద ప్రాజెక్టులని ప్రారంభించలేదు మీడియమ్ ప్రాజెక్టులని ప్రారంభించలేదు. ఏదో కొద్దిగా చెఱువులు మరమ్మతు చేయడం, చెఱువులలో నీరువుండటానికి వాగులకు అడ్డకట్టలు వేయటంతప్పితే పెద్దపనులు జరగలేదు. కేవలం సదుపాయంవున్న వాటికి గ్యారెంటీగా నీరు ఇవ్వటం జరుగుతున్నది గాని లక్షలాదిఎకరాలకు నీరు పారించే ప్రాజెక్టులు ఏమీలేవు. ఒక చెఱువును మరమ్మతు చేసి రైతుకు నీటి సదుపాయం కల్పించామని చెప్పేముందు అక్కడ సెటిల్‌మెంట్ పూర్తిచేయాలి. మంత్రిగారు చెప్పిన దానినిబట్టి వెంకటగిరి, పిఠాపురం estates లో సెటిల్‌మెంట్ పూర్తి అయినది. బొబ్బిలిలో వచ్చేసంవత్సరం జూన్ నాటికి పూర్తికాగలదు. కాని విజయనగరం estate ను మేజర్ estate గా తీసుకొన్నట్లయితే అక్కడ 1962 వరకు పూర్తికాదు అని మంత్రిగారు చెప్పారు. అదైనా ఏజన్సీ ప్రాంతాలను వదిలివేస్తేనే రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని వారు తెల్పారు. మేజర్ ఎస్టేట్సులోకాని, మైనర్ ఎస్టేట్సులో

కాని ఒక ప్రాజెక్టును కట్టినప్పుడు అక్కడ వెంటనే సెటిల్‌మెంట్ పూర్తి చేయాలి. అలా చేసినప్పుడే రైతుకు న్యాయం జరుగుతుంది. 'నాకు అన్యాయంగా వేసినపన్ను ఏమీ లేదు' అని రైతు అనుకుంటాడు. అందుచేత ఈ clause ను మినహాయించి ముందు సెటిల్‌మెంట్ పూర్తి చేసి ఆపిదప పన్ను వేయాలని నేను నిన్ననే మంత్రి గారికి చెప్పాను. ఈ రోజు కూడ మరోసారి మీద్వారా వారికి చెబుతున్నాను. అదీ గాక ఇది wet assessment వసూళ్ళు కాదు. Additional wet assessment వసూళ్ళు "Notwithstanding anything in clause (a), in the case of wet lands whose irrigation facilities are improved by an irrigation scheme executed by the Government, they may evy additional wet assessment" అని ఉన్నది. అధికంగా wet assessment వున్నప్పుడు ఇది వేయటం న్యాయంగా వుండదు.

మరొక విషయమును గురించి కూడ అడిగాను. క్రొత్తగా ఈ additional assessment వేయటానికి అన్ని Estatesలోను ఎన్ని చెరువులను బాగు చేయించవలసినవివున్నవి, ప్రభుత్వము యొక్క దృష్టిలో ఎన్ని ఉన్నవి? వాటిని బాగు చేయించటానికి ఎంత ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది; ఈ Taxation యొక్క principle ఏమిటి? అని, ఇలాంటి వాటికి వివరములు ప్రభుత్వాన్ని అడిగియున్నాను. ఆ వివరాలు ఏమిటో ఇంత వరకు మాకు అందజేయ లేదు ఆ వివరములు ఇవ్వకుండానే యిప్పుడు యీ additional assessment వేయటానికి బిల్లును తీసుకువచ్చారు. ఆ వివరాలు లేకుండా, ఎంత ఖర్చు అవుతుందో అది ఏమీ చెప్పకుండా, మాకు యీ assessment వేయటానికి హక్కులు కావాలని అడగడము సబబేనా? అసలు ఏ principle మీద ఈ taxation వేయదలచారు? ఎక్కడెక్కడ ఏవి projects కట్టించారు? దాని వల్ల రైతాంగానికి ఎంతవరకు అదనపు సౌకర్యాలు ఏర్పడి, ఎంత భూమి సాగులోనికి వచ్చింది — ఇదేమీ తెల్పివేప్ప లేదు. ఇదుగో ఈ ఈ పనులు చేయించాము. ఈ అదనపు సౌకర్యాలు, ఏర్పడినవి. ఇంత భూమి సాగులోనికి వచ్చింది. అనే వివరాలు అయినా ప్రభుత్వము చెప్పగలిగింది అంతే, అదేమీ లేదు. ఏమీ లేకుండానే, ఏ వివరాలు లేకుండానే, ముందుగా మాకు additional assessment వేయటానికి హక్కు కావాలని అడగడము న్యాయము కాదు. లేదా, ఈ assessment వల్ల ఎంత డబ్బు వసూలు కాగలదో చెప్పండి. ఒక్కొక్క రైతుకు ఎకరమునకు ఎంత పన్ను additionalగా పడుతుంది? ఈ వివరాలు అక్కడ లేకుండా, పన్ను వేయడమే మా యొక్క ప్రధాన విధానము అని తెల్పిచెప్పుచున్నది. ఫలానా

principle మీద tax వేయడం గాని equity గాని లేకుండా బిల్లులు తీసుకుని రావడము, ప్యాసుచేయమని అడగడంచూస్తే ఇక్కడ శాసనసభ ఉన్నదని serious గా ప్రభుత్వము తీసుకుంటున్నట్లుగా కన్పించదు. వివరాలు మేము ఇప్పుడే ఎట్లా చెప్పగలము అని అంటున్నారు ఆ వివరాలు ఏవీ చెప్పకుండా బిల్లును ప్యాసు చేయమని కోరడము న్యాయము కాదు. Survey and settlement ఎప్పుడో రెండు సంవత్సరములలో పూర్తి అవుతుందని ఆశిస్తున్నాము కాని ఇప్పుడే యీ additional assessment వేయటానికి హక్కు కావాలని ప్రభుత్వము కోరడము న్యాయము కాదు. అందువల్ల యీ additional assessmentకు సంబంధించిన క్లాజును మినహాయించి తక్కిన క్లాజులు ప్యాసు చేయించుకొంటి. దానికి మాకేమి అభ్యంతరము లేదు. మంత్రిగారు నిన్నటి దినమున అంగీకరించక పోయినను ఈ దినము అయినా అంగీకరించవలసిందిగా కోరుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— "Settlement పూర్తి అయిన Estates లో" అని గాని additional assessment అనే దానికి బదులు "such assessment as is reasonable" అని గాని మార్చుకుంటే బాగా ఉంటుందేమో కూడ ఆలోచించవచ్చు.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) :— అవునండి. అదేనండి మేము కోరేది కూడా. ఆ విధముగ చేస్తే మాకేమి అభ్యంతరము లేదు.

శ్రీ పి. సుందరయ్య :— "Where the settlement is over automatically the Act applies. అలాంటి వాటికి assessment విధించటానికి ఇప్పటికే ప్రభుత్వానికి అధికారము ఉన్నది. ఈ బిల్లులో ఉన్నది చూస్తే, settlement పూర్తిఅయినా కాకపోయినా, రైతుకు లాభించినా, లాభించకపోయినా, పంటపండినా పండకపోయినా మేము ఖర్చుచేశాము గనుక మేము ఈ assessment వేస్తాము అనిఉన్నది. ఈవిధానము సరైనదికాదని చెబుతున్నాను. ఒక ఉదాహరణ చెబుతాను. కనిగిరి, పొదిలి, దర్శి తాలూకాలలో ఇదివరకు జమీందార్ల హయాములో ఎకరానికి మెట్టభూముల మీదనే ఎంతో హెచ్చుగా శిస్తువిధించే వాళ్లు Estates Abolition Act వచ్చిన తరువాత Rent Reduction Act ప్రకారము శిస్తు ఎంతో తగ్గిపోతుంది. జమీందార్లకు ఎకరానికి నాలుగు, అయిదు రూపాయలు కట్టవలసివస్తే ఇప్పుడు రెండు మూడు రూపాయలు కట్టుతున్నారు. అంటే పన్నెండు అణాలదాకా తగ్గి పోయింది. తక్కువ అయిందని రైతులు సంతోష పడ్డారు. పన్నెండు అణాల నుంచి రూపాయి దాకా వేయడము న్యాయము కాని రెండు మూడు రెట్లు

వేయడము న్యాయముకాదు. కొంత వరకైనా తగ్గిపోయిందని రైతులు సంతోషించారు. అంత వరకు వేయడము అంటే పరవా లేదు. అట్లా కాకుండా యింకా అదనపు శిస్తు వేస్తాము అంటే ఏమి న్యాయము. Settlement పూర్తి అయిన చోట్లలో assessment వేయుటకు ప్రభుత్వానికి అధికారము ఉండనే ఉన్నది. అది పూర్తి కాని చోట్ల యింకా ఎప్పుడో రెండు సంవత్సరములలో పూర్తి అవుతుందని ఆలోచించి ఇప్పుడే వేయడము ఏమి న్యాయము ? Settlement పూర్తి కావలసింది యింకా రెండు వేల మైళ్లు ఉన్నది. ఆ చోట్లలో Settlement పూర్తి చేసుకున్న తరువాత projects కట్టించి additional assessment వేయడము అంటే అది న్యాయము అనిపించుకుంటుంది అలాంటి సక్రమమైన విధానము మానివేసి, ఎప్పుడో చేయబోతామని assessmentను విధించడము న్యాయము కాదు. ఏ సౌకర్యాలు చేయకుండా ముందుగా వేస్తామంటే రైతులు ఏ విధముగ సంతోషపడి ఈ అదనపు శిస్తు కట్టుతారు ? కాబట్టి ఈ క్లాజును మాత్రము బిల్లులో నుంచి మినహాయించి, మిగిలిన క్లాజులు ప్యాసుచేసుకోవచ్చు. మంత్రిగారు ఈ సూచనను అంగీకరిస్తారని ఆశిస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. ఎల్లమందా రెడ్డి :— నేను మూడు సవరణలు యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ :— అవును. డిప్యూటీ చీఫ్ మినిస్టరుగారు సమాధానము చెబుతారు.

*శ్రీ కె. వి. రంగారెడ్డి:— ఈassessmentను గురించిPrincipal Act లోని 23వ సెక్షనులో స్పష్టముగలేదు. ప్రభుత్వము ఏవైనా అభివృద్ధి కార్యక్రమములు జరిపితే, వాటి యొక్క ప్రతిఫలము ప్రభుత్వము తీసుకున్నదా లేదా అనేది స్పష్టముగ లేదు. అందువల్లనే ఈ బిల్లు ద్వారా యీ సవరణ తేవటానికి అవసరము కలిగి తెచ్చాము. ఈ విషయమును గురించి గౌ॥ సభ్యులు ఆలోచించినట్లైతే, వారు ఈ ఆక్షేపణ లేవదీసేవారు కాదు. ప్రభుత్వం నీరు యిచ్చి పంట పండితేనే వారు శిస్తుకట్టాలి గాని, నీరు యిచ్చి పంట పండక పోతే శిస్తు కట్టనవసరము లేదు, ప్రభుత్వము శిస్తు విధించే అవకాశము లేదు. భూమి ఉన్నప్పుడు సాగుకొరకు రైతుకు నీరు సప్లయి చేయాలి నీరు యిచ్చి పంటలు ఏ కారణముచేతనైనా పండకపోతే, ప్రభుత్వము శిస్తు తీసుకోదు. రైతుకు నూరు ఎకరములు ఉండి, అందులో 30 ఎకరములలో పంటపండినను, మిగిలిన 70 ఎకరములలో పండక పోయినను, ప్రభుత్వము మొత్తమునకు శిస్తు విధిస్తుందనే వాదన, దానికి అవకాశము యీ క్లాజు కలిగిస్తుందనే వాదన చెప్పడము సరైనది కాదు. నూరు ఎకరము

లకు నీరు యిచ్చే ప్రయత్నము చేస్తున్నప్పుడు, నూరు ఎకరముల మీద శిస్తు వాళ్లే చెల్లిస్తారు. నూరు ఎకరములకు పూర్తిగా నీరు సప్లయి చేయటానికి ప్రభుత్వము డబ్బు ఖర్చు పెట్టుతున్నది గనుక, దాని యొక్క ప్రతిఫలము తీసుకోటానికి ప్రభుత్వము అధికారము కోరుచున్నది. ఈ విషయము Principal Act 23వ సెక్షనులో స్పష్టముగ లేదు. అది స్పష్టపరచటానికే యీ సవరణతో బిల్లును తేవడమైనది. ప్రభుత్వము డబ్బు ఖర్చు చేయడము రైతులకు లాభము కలగాలనే. కేవలము లాభము సంపాదించాలనే దృష్టి ప్రభుత్వానికి లేదు. అలాంటి దృష్టి ఉంటే, ప్రభుత్వము Settlement పూర్తి కానటువంటి Estatesలోనే ఖర్చు చేయనవసరము లేదు Estates కానటువంటి చోట్లు ఎన్నో ఉన్నవి. అక్కడనే ప్రాజెక్టులు కట్టించ వచ్చు. చెరువులు బాగుచేయకుండా ప్రతిఫలము సంపాదించే అవకాశము ఉండదు. ఎక్కడైనా ఏ చెరువు అయినా నిర్మించా లంటేగాని, బాగు చేయాలంటే గాని, ప్రభుత్వము డబ్బు ఖర్చు చేస్తేనేగదా అది తయారు కాగలదు? దానికి రూల్సు ప్రకారము ఏ చెరువుకు ఎంత ఖర్చుచేయాలి, దానికి ప్రతిఫలము ఎంత వస్తుంది అనే విషయము P. W. D.డి. వారు అంచనాలు వేస్తారు. కనీసము నూటికి రు. 1-8-0గాని, రెండు, మూడు రూపాయలు అయినా వస్తుందని అనిస్తేగాని, ఆ ప్రాజెక్టు ప్రభుత్వము రూల్సు ప్రకారము తయారు చేయించటానికి అవకాశము లేదు. అలాంటి ప్రతిఫలమురాదు అనుకునే చోట్లలో ప్రాజెక్టులు నిర్మించనే నిర్మించరు. ఖర్చును బట్టే ప్రభుత్వము ప్రతిఫలము తీసుకోటానికి ఆశిస్తున్నది. ఈ additional assessment. రైతుకు ఆదాయమురానీ, రాకపోనీ. పంటలు పండనీ, పండకపోనీ, ప్రభుత్వము ఖర్చు పెట్టిన సొమ్ము మీదనే విధించి వసూలు చేస్తున్నారు గాని. వేరేమి కాదు. ఈ విషయములో గౌ॥ సభ్యులు వేరే అర్థము తీయడము సరైనది కాదు. సూత్రప్రాయముగా P. W. D. వారు నిర్ణయించుకున్న దానిని బట్టి, ఎంత ఖర్చు చేస్తే ఎంత ప్రతిఫలము వస్తుంది అనేది ముందుగా తేల్చుకున్న తరువాతనే, P. W D. వారు ఆ ప్రాజెక్టులు నిర్మిస్తారు, వారు చేసే నిర్ణయములను బట్టి ధనము ఖర్చు చేస్తారు. నీరు యిచ్చి పంటలు పండితేనే శిస్తు తీసుకుంటారు. ఈ అదనపు శిస్తు ఖర్చు చేసిన సొమ్ము ప్రతిఫలము అని అంటున్నాము. అదే రైతుల నుంచి వసూలు చేయటానికి ప్రభుత్వము అధికారము కోరుతున్నది. నీరు యిచ్చి పంటలు పండక పోతే ప్రభుత్వము శిస్తు తీసుకోదు. కాబట్టి గౌ॥ సభ్యులు యీ విషయమును గురించి ఏవేవో అనుమానములు, అపోహలు పెట్టుకోనవసరము లేదు. అలాంటి వాటికి ఇందులో అవకాశమే లేదు.

మిస్టర్ స్పీకర్ :— నాలుగణాలు పంట పండినా పన్ను తీసుకొంటున్నారని అంటున్నారు

శ్రీ కె. వి. రంగారెడ్డి — నాలుగణాలు పంట పండితే రెమిషన్ యివ్వాలని ఉన్నది. ఏ పరిస్థితిలో రెమిషన్ యివ్వవలెనని రూల్సు ఉన్నవో, ఆ నియమాలు దీనికి కూడ వర్తిస్తాయి. దీనికి వేరే నియమాలు ఉండవు. ల్యాండ్ రెవిన్యూకు సంబంధించిన నియమాలన్నీ ఇక్కడ పెట్టనక్కరలేదు. రెమిషన్‌కు సంబంధించిన నియమాలు దీనికికూడ వర్తిస్తాయి. 0-4-0 పంట పండితే సంపూర్ణంగా తగ్గిస్తారు. ప్రభుత్వ గ్రామాలలో తరి పంటకు ఉన్న నియమాలు దీనికికూడ వర్తిస్తాయి. ఆ నియమాలన్నీ ఇక్కడ పెట్టవలసిన అవసరం ఉండదుగనుక ప్రభుత్వ ఆమెండ్ మెంటును అంగీకరించాలని కోరుతున్నాను. ప్రభుత్వము ఎన్ని చెరువులు, ఎన్ని ప్రాజెక్టులు కట్టారో ఇందులో చెప్పలేదు—అన్నారు ఎక్కడ నీరు యిస్తామో అక్కడ పంటపండితే పన్ను తీసుకొంటాము. అంతేగాని ఇప్పుడు మొత్తం స్టేటులో అటువంటి ప్రాంతం ఎక్కడెక్కడ ఉన్నదో చూపించవలసిన అవసరం లేదు. అందువలన దీనిని అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు :— అధ్యక్షా, రెవిన్యూకు సంబంధించి ఒక సూత్రము ఉన్నది. Source of irrigation యొక్క Class ను upgrade చేసినప్పుడు, అనగా మూడవ తరగతి సోర్సును రెండవ తరగతి సోర్సుకు upgrade చేస్తే రెండవ తరగతికింద ఏ శిస్తు వసూలు చేయవలెనో దానిని వసూలు చేయవలెను—అని ఉన్నది. Cost ననుసరించి శిస్తు (water cess) వసూలు చేయాలనేది ఈ సూత్రానికి విరుద్ధము ఇప్పుడు ప్రభుత్వం. Cost ననుసరించి శిస్తువేయాలని చూస్తున్నారు. అది సూత్రానికి విరుద్ధముగా ఉన్నది. ఇది మంత్రిగారు గమనించి కనీసం దీనినైనా తీసివేస్తారా అని అడుగుతున్నాను.

"having regard to the cost incurred by them in respect of such irrigation scheme" అనే portion ను delete చేయడానికి కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :— "benefit received by the ryots"— అనే దానినిబట్టిగాని "Cost incurred by the Government" అనే దానినిబట్టి వేయకూడదు అని గౌరవసభ్యులు చెబుతున్నారు. "Cost" అనే మాట వద్దని, "benefit" అనేది ఉంచమని అంటున్నారు.

శ్రీ పి. సుందరయ్య: On a point of order, Sir, ఇందాకటినుంచి మంత్రిగారు ఏదో చెబుతున్నారని వింటున్నాము. ఇందులో legal గా ఉన్న విషయాలనుబట్టి point of order తీసుకురావలసివస్తోంది

They have first to classify what kind of irrigátion source it is. దానిని ఆధారంగా తీసుకొని. water source ను (in accordance with all accepted wet assessment principles) బట్టి సెస్ విధించాలి: Betterment levy వేయడం, అది వేరే ప్రశ్న. ఇక్కడ అది కాదు.

> In the case of wet lands whose irrigation facilities are improved by an irrigation scheme executed by the Government, they may levy additional wet assessment on such lands at such rate as they may, by order, determine, having regard to the cost incurred by them in respect of such irrigation scheme.

Therefore, while the Irrigation Act is like this, the Government cannot......

Mr. *Speaker* : I have to give a ruling on the point of order raised,—whether it is *ultra vires* or *intra vires*. Equity is different from law. I have no objection. If it is *ultra vires*, I shall throw it out. Show me that.

*Sri P. Sundarayya* : Under the Irrigation Cess Act, whenever water is supplied, cess must be levied on the basis of benefit derived by a ryot. The preamble to the said Act says :

> "Whereas in several districts of the Madras Presidency large expenditure out of Government funds has been, and is still being, incurred in the construction and improvement of the works of irrigation and drainage, to the great advantage of the country and of proprietors and tenants of lands; and whereas it is right and proper that a fit return should, in all cases alike, be made to Government on account of the increased profits derivable from lands irrigated by such works......"

Thus Government can levy a separate cess for the use of water supplied for irrigation purposes, based on the

increased profits derived or derivable by ryots from lands irrigated by such works.

Section 1 of the said Act says: "Whenever water is supplied or used for purposes of irrigation from any river, stream, channel, tank or work belonging to, or constructed by or on behalf of, the Government, and

(b) whenever water from any such river, stream, channel tank or work, by direct flow or percolation irrigated any land under cultivation, and in the opinion of the Revenue Officer empowered to charge watercess, subject to the control of the Collector and the Board of Revenue, such irrigation is beneficial to, and sufficient for the requiments of, the crop on such lands,

It shall be lawful for the State Government before the end of the revenue year succeeding that in which the irrigation takes place to levy at pleasure a seperate fee for such water (hereinafter referred to as the water cess), and the State Government may prescribe the rules under which, and the rates at which, such water-cess shall be levied, and alter or amend the same from time to time:

Provided that where a Zamindar or inamdar or any other description of landholder not holding under ryotwari settlement is by virtue of engagements with the Government entitled to irrigation free of separate charge, no water cess under this Act shall be imposed for water supplied to the extent of this right and no more;

Provided further that x x x x x x

Here are two main things.

Section. 1-A (1) of the Madras Irrigation Cess Act, says:

"In respect of water supplied or used for the irrigation of land included in an estate the water-cess due under this Act shall, notwithstanding anything contained in the Madras Revenue-Recovery Act, 1864, be leviable in accordance with such rules as the State Government may after previous publication, prescribe in that behalf......" అని ఉంది. [illegible] ........

*Mr. Speaker :* According to Section 3 of the Madras Estates (Abolition and Conversion into Ryotwari) Act, with effect on and from the notified date, the following Acts will apply:

(1) The Madras Revenue Recovery Act, 1864

(2) The Madras Irrigation Cess Act, 1865, and

(3) All other enactments applicable to ryotwari areas shall apply to the estate.

కాబట్టి నోటిఫికేషన్ అయినప్పటినుంచి ఇరిగేషన్ యాక్టు వర్తిస్తుంది. అయితే ఇవి 'నోటిఫైడ్' క్రింద వస్తాయా ? రావా ?

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : ఇరిగేషన్‌యాక్టులో కాస్టుకు సంబంధించి నిబంధనలు లేవండి.

*Mr. Speaker :* It is all a question of equity. Suppose the Government says, 'according to the cost'. I am not speaking of the Ministers or the Opposition. It is a question of the rights of the Legislature.
అప్పుడు ఆ లెజిస్లేచర్ అట్లా చేసింది. ఇప్పుడు ఈ లెజిస్లేచర్ ఇట్లా చేస్తుంది. 'Save otherwise, expressly provided' అనేదానిక్రింద వస్తుందా? లేదా? Is it ultra vires or intra vires. That is the point. రెండవది— ఇవి టేకెన్‌ఓవర్ ఎస్టేట్స్ అవునా? కాదా? ఇప్పుడు దేనికి పెట్టుతున్నారు? టేకెన్ ఓవర్ ఎస్టేట్స్‌కా? లేక, టేకెన్ ఓవర్ ఎస్టేట్స్ కానివాటికా?

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : టేకెన్ ఓవర్ ఎస్టేట్స్‌కే కదా. ఎస్టేట్స్ తీసుకోకపోతే అసలు రిపేర్స్ అనే క్వశ్చన్ రాదు.

శ్రీ పి. సుందరయ్య : ఇప్పుడు ఎబాలిషన్ యాక్టుక్రింద ఒక క్లాజు చదివారు. ఏవైనా యాక్టు నోటిఫైడ్ అయిన తర్వాత తీసుకొంటారని చదివారు. అది కరెక్టు. But under Section 23 of the Original Act, from the date on which Government notifies and takes it over, the Madras Estates Land (Reduction of Rent) Act will apply.

Section 23 says: "The land revenue payable to the Government with effect on and from the notified date shall,

until a ryotwari settlement effected in pursuance of Section 22 has been brought into force in the estate, be calculated as follows:

(i) where the rent payable to the landholder immediately before the notified date has been determined under the Madras Estates Land (Reduction of Rent) Act, 1947, the rent so determined;

(ii) x x x

మామూలు ఇరిగేషన్ సెస్సు యాక్టు సెటిల్ మెంట్ కంప్లీట్ అయిన తర్వాత అప్లయి అవుతుంది. ఈ రైత్వారీ సెటిల్‌మెంట్ కంప్లీట్ చేసేదాకా, రెంట్ రిడక్షన్ యాక్టుప్రకారం లాండ్ రెవిన్యూ గవర్నమెంట్‌కు ఎంత ఇవ్వాలో నిర్ణయం కావలసి ఉంటుంది అని చెప్పారు. కాబట్టి నోటిఫై అయిన తరువాత వెట్ ఎసెస్‌మెంట్ ఇంక్రీజ్ చేయటములేదనే ప్రశ్న ఇక్కడరాదు. అందుచేత సెక్షన్ 23 ప్రకారంగా వారు అక్కడ కేలిక్యులేట్ చేయాలి. ఆవిధంగా కేలిక్యులేట్ చేశారు. దానిని ఆధారం చేసుకొని ఇదివరకు రైతులు పన్నులు కడుతున్నారు So before settlement is completed, Government has no right to enhance the wet assessment or whatever assessment they have made after the notification. ఇప్పుడు ఆ పవర్స్ ఎబాలిషన్‌యాక్టులో లేవుకాబట్టి యీ అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నారు. అది అసలు పాయింటు. ఏ హవుస్ అయితే యీ ఎబాలిషన్‌యాక్టు పాస్‌చేసిందో, తిరిగి దానిని అమెండ్ చేయవచ్చును. అలాగే మద్రాసు ఇరిగేషన్ సెస్సు యాక్టునుకూడ యీ ప్రభుత్వము మార్చవచ్చును మద్రాసు ఇరిగేషన్ సెస్‌యాక్టును ఎమెండ్‌చేస్తూ ఒక బిల్లుతెచ్చి, దానిప్రకారంగా ఎడిషనల్ వెట్ ఎసెస్‌మెంట్ వేయదలచుకోలేదు. గవర్నమెంట్ హెచ్చుడబ్బు ఖర్చుపెట్టిన కారణంగా అక్కడి రైతులకు బెనిఫిట్స్‌వచ్చాయి కాబట్టి, వారిదగ్గర నుండి బెటర్‌మెంట్ లెవీద్వారా అదనంగా డబ్బు వసూలు చేస్తామనేది గవర్నమెంట్ యొక్క కంటెన్షన్. క్లాజ్ 4లో ఈ విధంగా ఉంది.

"Notwithstanding anything in clause (a), in the case wet lands whose irrigation facilities are improved"......

But the Government is not asking us to give power where they converted dry land into wet land by improved schemes and other things that they should be given this power ఇవి డ్రయ్ లాండ్స్ గురించిన సమస్యకాదు. The actual wording is not in this way: "In converting dry land into wet land..."

But the clause says:

"Notwithstanding anything in clause (a), in the case of wet lands whose irrigation facilities are improved by an irrigation scheme executed by the Government, they may levy additional wet assessment on such lands at such rate as they may, by order, determine having regard to the cost incurred by them in respect of such irrigation scheme" అందుచేత ఇదివరకు వెట్ ఎసెస్‌మెంట్ పడుతున్న వెట్ లాండ్‌మీద ఎడిషనల్ వెట్ ఎసెస్‌మెంట్ వేయ మంటున్నారు. 'It is not betterment levy tax. It is increase in wet rate' అని స్పెసిఫిక్‌గా ఆ క్లాజులో ఉంది. అసలు వెట్‌రేట్ ఎన్హాన్సుచేసే హక్కు ఎక్కడ ఉన్నది? How is the original wet assessment on the lands which the Government has taken over comes under the basis of Madras Irrigation Cess Act?

—not on the basis of cost which the Government has incurred.

ఇరిగేషన్ సెస్సు యాక్టు ప్రకారం, దానిక్రింద చేయబడిన రూల్సు ప్రకారం గవర్నమెంట్‌కు అదనంగా ఇరిగేషన్ సెస్సు వేసేహక్కు ఉన్నది.

The Preamble to the Madras Irrigation Cess Act reads: "Whereas, in several districts of the Madras Presidency, large expenditure out of Government funds has been and is still being incurred in the construction and improvement of works of irrigation and drainage, the great advantage of the country and of proprietors and tenants of land; and whereas it is right and proper that a fit return should, in all cases alike, be made to Government on account of the increased profits derivable from lands irrigated by such works..."

అందుచేత ఇరిగేషన్ వర్క్సు ఇంప్రూవ్ చేయటంవల్ల రైతులకు కలిగిన అదనపు బెనిఫిట్స్‌ను, ప్రాఫిట్స్‌ను దృష్టిలో పెట్టుకొని యీ ఇరిగేషన్ సెస్సు వేయవలసి ఉంటుంది అనేది యీ ఇరిగేషన్ యాక్టుయొక్క ఉద్దేశ్యము. ఆ ప్రిన్సిపల్ వదలిపెట్టి ఇష్టంవచ్చినట్లు సెస్సువేసేదానికి వీలు ఉన్నదా అని అడుగుతున్నాను.

The additional wet assessment be determined having regard to the cost incurred by them; not on the basis of

the additional profits derived by the tenants or ryots, but on the basis of the additional cost incurred by the Government." అని ఉన్నట్లయితే, అప్పుడు "రైతులు పెద్దలాభంతో మాకు సంబంధం లేదు రైతులలాభం రావచ్చును, రాకపోవచ్చును; మేము అదనంగా ఖర్చుపెట్టాము కాబట్టి, అదనంగా పన్ను వేయడానికి మాకు హక్కు ఉన్నది." అని చెప్పకోవచ్చును. As such, the new principle enunciated in these clauses go to the root of the fundamental principle contained in the Irrigation Cess Act. కాని ఈ బిల్లులో "notwithstanding anything in Clause (a). ." అని ఉంది. Abolition Act ను qualify చేయకుండా "notwithstanding anything in clause (a) or anything contained in any Act made so far" అని ఉంటే అప్పుడు water cess వేసుకోడానికి హక్కు వుంటుంది, అంతేగాని–

It does not qualify the Irrigation Cess Act itself. When the Irrigation Cess Act does not qualify the additional wet assessment, they can calculate on the basis of the principles laid down in the said Act (Irrigation Cess Act). But my contention is that with the clause as it stands they cannot increase additional wet assessment on the basis of cost. Only with reference to additional benefits derived they may do so. They are enunciating an entirely different principle of wet assessment which goes against the Irrigation Cess Act itself. We know that betterment levy is determined on the basis of the costs and the benefit derived by each land, the value of the land having increased. Here it is wet assessment. As such the clause as it stands is a fallacious clause and is in conflict with the existing law and in its present form cannot be passed. That is the actual position. It is different if the Government wants to change the clause in a different way. It is for you, Mr. Speaker, Sir, to decide whether, at this late stage, Government can come in with another amendment to change the clause to be in consonance with the existing law. You may allow it or you may not; it is for you to decide, but the clause as it exists is irregular. We are not clear about the legal implications. The Government may propose an amendment and if they do propose such an amendment, I request you, Sir, in the name of equity and justice, that the Government should not get the benefit of your ruling and

that the Government should not be allowed to bring in a new amendment here and now. I hope the Government will see the reasonableness of the argument which I am putting forward and if they insist on the clause the only way for us is to point out the legal difficulties and the faults in the clause. I take it, Sir, that you are convinced about my point of view You should not allow the Government to come in with a proper amendment to the clause at this stage. Let the Government think it over and come in with a proper amendment in the next session.

శ్రీ ఎ. ఎల్లమందారెడ్డి : Rules ప్రకారం ఈ amendment చెల్లదు. ఇదివరకే పట్టింపో ఉన్నది. ఇప్పుడు అసెంబ్లీ అలాంటిది తీసుకురాకూడదా, దానికి అధికారం లేదా అని తమరు అన్నారు. ఎలాంటి amendments తీసుకు రావాలి అని అన్నప్పుడు "An amendment shall not be inconsistent with any previous decision of the Assembly on the same question." అని మన Assembly rules లో ఖచ్చితంగా చెప్పబడి ఉన్నది. ఇదివరకే ఆ question మీద Assembly decision తీసుకున్నది. దానికి inconsistent గా ఉండకూడదు మన rules లో benefit మీద. ఆదాయం మీద వేయాలని ఉన్నది. కాని యిది దానికి inconsistent గా ఉన్నది. కావాలంటే repeal చేయాలని amendment తీసుకురావాలె తప్ప statusquo ఒకటి ఉండగా దానికి inconsistent గా యింకొకటి ఉండడానికి వీలులేదని rules లో ఉన్నది కాబట్టి ఈ amendment చెల్లదని నేను మనవి చేస్తున్నాను.

*Mr. Speaker :* The Preamble of the Irrigation Cess Act says:

"Whereas in several districts in Madras Presidency large expenditure out of Government funds has been and is still being incurred in the construction and improvement of works of irrigation and drainage..."

గవర్నమెంటు ఖర్చు పెడుతున్నారు.

"......to the great advantage of the country and of proprietors and tenants of land......"

దేశానికి, భూస్వాములకు, రైతులకు లాభకరంగా ఉండే మోస్తరుగా వారు ఖర్చు పెడుతున్నారు.

...whereas it is right and proper that a fit return should be made to Government on account of the increased profits derived from lands irrigated by such works .." అనేదానివల్ల భూములకు లాభం వస్తుంది. ఆ లాభాన్ని అనుసరించి గవర్నమెంటు కూడ తాము పెట్టినఖర్చుకు "fit return on account of the increased profits" రావాలి అని అంటున్నారు.

"power to levy water cess in addition to assessment of land"

ఇప్పుడు యిక్కడ additional wet rate అని ఉన్నది. మెరక భూమి మీద నీటి తీరువ వేయడానికి Irrigation Cess Act పుట్టింది. నీటి తీరువాకు principle ఏమిటంటే—గవర్నమెంటు ఖర్చుపెట్టినదాని వల్ల వాళ్ళకు లాభము వస్తుంది కనుక ఆ లాభాన్ని అనుసరించి ఈ ఖర్చుకు కొంత గుజరా రావలసి ఉంటుందనే ఉద్దేశ్యముతో Act చేస్తున్నాము అని అందులో ఉన్నది. Additional wet assessment అన్నప్పుడు రైతులకు లాభం ఉన్నదా లేదా అనే ప్రశ్నలేకుండా గవర్నమెంటు పెడుతున్న ఖర్చుకు ప్రతి ఫలం రావలెనని చేస్తున్నారు. Irrigation Cess Act, Estates Land Actరావడంతోటే వీరికి కూడ వర్తిస్తుంది కనుక principleకు వ్యతిరేకంగా పోతున్నారు. కనుక యిది defective clause. Therefore it is invalid అని ప్రతిపక్షంవారు చెపుతున్నారు. దానికి గవర్నమెంటు వారు ఏమిచెపుతారు ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : అధ్యక్షా, పెట్టిన ఖర్చు తిరిగి ప్రభుత్వానికి రావాలనేది రైతులు అనుభవించేదానిపైన ఆధారపడి ఉంటుంది. రైతుల అభివృద్ధి కొరకు ఏదైతే గవర్నమెంటు ఖర్చు పెడుతున్నదో దానినిబట్టి additional assessment వేస్తాముఅని అందులో స్పష్టంగా చెప్పినాము. ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టింది. రైతులు దానిని ఉపయోగించలేదు. అయినప్పటికి additional assessment వేస్తుందని అర్థం తీయడం ఏమాత్రం సమంజసం కాదని నేను మనవిచేస్తున్నాను ఆ నీళ్ళు వారు ఉపయోగించినప్పుడే యిస్తారు నీళ్ల అక్కడ ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం డబ్బు ఖర్చుపెట్టి చేసింది గనుక రైతులు దానిని వాడుకోనప్పటికీకూడ ఈ amendment వల్ల వారిమీద శిస్తు తప్పకుండా పడుతుందనేది ఏ విధంగాకూడ దాని అర్థం కాజాలదు. Estate abolition అయినప్పుడు ఏ assessment ఉంటుందో దానినే ప్రభుత్వం basis గా తీసుకుంటుంది Settlement అయ్యేవరకు అని అందులో ఉన్నది. మధ్యకాలంలో

రైతుల క్షేమంకొరకు ప్రాజెక్టులుగాని, యింకే యితర sources గాని చేస్తుంది. గౌరవ సభ్యులు చెప్పిన ప్రకారంగా అంగీకరించినట్లయితే Settlement అయ్యే వరకు ప్రభుత్వం ఏ అభివృద్ధికార్యక్రమం చేయకూడదు. చేస్తే principle కు వ్యతిరేకం అవుతుంది. P. W. D. వారి principle ప్రకారం ఎంత ఖర్చు అవుతుందో దానికి వారు నిర్ణయించిన ప్రకారం return రావాలి. Return రాకుంటే మాత్రం ఏ పని వారు చేయరు. ప్రభుత్వం ఏమి తీసుకోకూడదు settlement అయ్యేదాక అంటే—ఏ source కూడ చేయవద్దనే దాని అభి ప్రాయం అవుతుంది.

మిస్టర్ స్పీకర్ :— వారనేదేమంటే—గవర్నమెంటు వర్తకులుకాదు; అది ప్రజలకొరకు పుట్టినదిగనుక రైతాంగముయొక్క మేలుకొరకు ప్రయత్నించవల యును; ఆ విధముగ గాకుండ 'మేము ఖర్చుపెట్టాముగనుక తీసుకుంటాము' అనడం న్యాయమా? అని.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— ఆ వుద్దేశం కాదు. వారికి నీళ్ళు యివ్వడంవలన వారు లాభం పొందుతున్నమాట వాస్తవం ఆ విధంగా నీళ్ళు యివ్వడానికి ప్రభుత్వం అదనంగా కొంత డబ్బు ఖర్చుపెట్టినది అందుకు ప్రతిఫలంగా అదనపు శిస్తును నిర్ణయించే అధికారము ప్రభుత్వము తీసుకుంటున్నది. ఆ విధముగా అదనపు శిస్తు వసూలుకు యిప్పుడు అధికారము లేదుగనుక ఆ అధికారమును తీసుకుంటున్నది. అయితే శిస్తులకు సంబంధించి కొన్ని నియమాలు వున్నవి. దీనివలన అవేమీ రద్దు కావని మనవిజేస్తున్నాను. ఇప్పుడు కొన్నిచోట్ల చెరువులు, కుంటలు అనేకం తెగి పోయినవివున్నాయి. ప్రభుత్వం నీరు సరఫరా చేయకపోతే నూరు ఎకరాలకు 25 ఎకరాలే వారు సేద్యం చేసుకొనేవీలువుండేది. ఆ విధముగా గాకుండా మొత్తం నూరు ఎకరాలు సాగులోకివచ్చి వుపయోగపడడానికిగాను ప్రభుత్వం అంతటికి, పంట పండేంతవరకు నీరు సరఫరా చేస్తుంది దీనివలన వారు ఎంతో లాభపడడానికి అవకాశము కలుగుతున్నది. కనుక వారిపై అదనపుశిస్తు వసూలు చేయవచ్చునా, లేదా అనేది ఆలోచించే ప్రభుత్వం యీ సవరణ తీసుకువస్తున్నది.

ప్రభుత్వం యిప్పటివరకు కొన్నిచోట్ల పూర్తిగా నీటి సరఫరా చేసింది. దానికి return ఏమీ లేకుండా ప్రభుత్వం ఉచితంగా చేయవలయుననడం పబ్లిక్ వర్క్సు శాఖ సిద్ధాంతాలకే వ్యతిరేకమని మనవిజేస్తున్నాను. అయితే వారికి లాభం అవుతుందా ? లేదా, అనే శబ్దం పెట్టడం అనవసరం అనుకుంటాను. ఎందుకంటే లాభమవుతుందా, కాదా, అనేదానినిబట్టి నిర్ణయించవలెనంటే—పరిశీ ...

సమయములోను యిప్పుడు ఎంత పంట పండిందో నిర్ణయించి దాని ప్రకారం రెమిషన్ యివ్వడం న్యాయమనుకున్న చోట్ల రెమిషను ఎలాగూ యిస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వంయిచ్చే నీటినిబట్టి ఎంత లాభంపిస్తే అంతవరకే అదనపు శిస్తు వేయవలయుననడం సమంజసంగాదు. దానివలన 8 అణాలు పంట పండితే తక్కిన 8 అణాలు తీసివేయమనే వాదం రావచ్చు అది ఎక్కడా ఆచరణలో లేదు. ఇటువంటి చిక్కులన్నీ దానివలన వస్తాయి అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్. Preamble లో —"On account of the increased profits derived from lands irrigated by such works" దీనివలన చిక్కు వస్తుందనే మాటతో నేను ఒప్పుకోను. ఎందుకంటే ఇదివరకు ఆక్టులోనే వుంది. తరువాత—

'Cost incurred and additional benefit derived by the pelpoe' అనేదిగాకూడా వుంది. అయితే ఆ spirit ను చూడాలి. Government has to act and follow the Principle of equity.

శ్రీ కె. వి రంగారెడ్డి – ఆ రెండూ యిందులో పెట్టడానికి నాకు అభ్యంతరం లేదు.

*Mr. Speaker :* So, I give time to add those two words also. ప్రభుత్వం ప్రజలయొక్క తలిదండ్రులు. అందువలన మీరు మీ పిల్లలను జాగ్రత్తగా చూచుకోవాలి. తమరు యిప్పుడు వాటిని amendment గా ప్రవేశ పెట్టినా నేను ఒప్పుకుంటాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :– On a point of order, Sir. ఇప్పుడు amendment గా ప్రవేశపెట్టడానికి వీలులేదు. ఎందుకంటే దానికి మరల గవర్నరుగారి పర్మిషన్ కావాలి.

మిస్టర్ స్పీకర్ : ఏమీ అక్కరలేదు. It is only adding the words.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- ఇందులో financial implications వున్నాయి

మిస్టర్ స్పీకర్ : Financial implications ఏమి లేవు. ఇందులో spirit of the working of the Act తప్ప యింకేమీ లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : మీరు చెప్పింది నిజమే. అయితే యిందులో 'benefit' అనేప్పటికి ఎంత benefit అనే విషయం వస్తుంది. అందు చేత, financial implications వున్నాయంటున్నాను. అందువలన గవర్నర్ పర్మిషన్ కావాలి.

మిస్టర్ స్పీకర్ అక్కర్లేదు. financial implicatoins కొత్త వేమీ కావు. Spirit కోసంతప్ప యిందులో కొత్తగా మరేమీ మార్చడం లేదు. గవర్నరు పర్మిషన్ అవసరం లేదు.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు . అధ్యక్షా, 'cost incurred' అని మరల వుంటే దానికి contradictoryగా వుంటుందేమో ;

మిస్టర్ స్పీకర్ : contradictory కాదు. అందులోనే వుంది 'return' అని 'మేము ఖర్చు పెడుతున్నాం. కాని, మాకు return కావాలి; కాని వారికిలాభం వస్తుంది.' ఆ రెండు మాటలు ఒరిజనల్ ప్రియాంబుల్‌లోనే వున్నవి. ఆ తరువాత యిందులోని spiritను చూడాలి. ఏ దృష్టితో ప్రభుత్వోద్యోగస్థులు ఆలోచించాలనే దానికి తప్ప యిందులో తప్పేమీ లేదు.

శ్రీ పి రాజగోపాల్‌నాయుడు :— అధ్యక్షా, Irrigation sources నిర్మించేటప్పుడు backward areasలో returns తక్కువగా ఉన్నావరే cost ఎక్కువగా ఉన్నదని చెప్పాడు.

మిస్టర్ స్పీకర్ : అందువల్ల benefit కూడ ఎక్కువగా ఉండాలి.

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు : As may be prescribed అని Rulesలో పొందు పరుస్తారా ? 1—5 return ఉండినా కూడ.....

మిస్టర్ స్పీకర్ : దీనిని అసలు తీసేయాలంటారా మీరు ?

శ్రీ పి. రాజగోపాల్ నాయుడు : అధ్యక్షా, కొన్ని additions చేయాలని మనవిచేస్తున్నాను. ఒక ఎకరానికి 1,500 రూపాయలు కూడ ఖర్చు పెడుతున్నారు. Benefit మాత్రం చాల తక్కువగా ఉంటుంది. 'Cost' అనేది ఉండడం వల్ల, as may be prescribed అనే విధంగా Rules లేకపోవడం వల్లనూ రైతులకు చాల కష్టం అవుతుంది.

మిస్టర్ స్పీకర్ · మీరు చెప్పే Rules backward area మున్నగునవి తప్పిన్పు కనుక అవి Act లోనే ఉండనక్కరలేదు.

So, you want the clause to be amended as follows: " ... ....at such rate as they may be order determine having regard to the cost incurred by them in respect of such irrigation scheme as well as the additional benefit derived by the people."

శ్రీ పి. సుందరయ్య :– Irrigation విషయంలో... they take the fact into consideration as the Government spent large sums of money, they also say there must be some little cost and this retrun should be determined on the profitability which the peasants derive. It is not so much the cost; it is the benefit that should be taken into consideration.

మిస్టర్ స్పీకర్ : 'Fit returns should come' అన్నారుకదా ! ఖర్చుచేస్తున్నారు ప్రజలకోసం ఖర్చుచేస్తున్నారు; కాబట్టి వారికి లాభం కలగాలి.

*Sri P. Sundarayya:*– On the basis of the profis which the peasants derive....దాంట్లో ఉన్న wording నే పెట్టుకుంటున్నాము.

మిస్టర్ స్పీకర్ :– ఏమీ అక్కరలేదు.

*Sri P. Sundarayya :* On the basis of profitability...... to get fit returns for the Government.

*Mr. Speaker :* "........they may levy additional wet assessment on such land at such rate as they may, by order, determine having regard to the cost incurred by them *and the benefit derived by the ryot in respect of such irrigation scheme.*"

శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు :– అధ్యక్షా, 'Additional benefits derived' అని ఉండాలి.

శ్రీ కే. వి. రంగారెడ్డి :– అసలు benefit ఉండకపోవచ్చుననే దృష్టితో 'additional' అనే పదం ఉంచలేదు.

మిస్టర్ స్పీకర్ :- Additional tax అన్నప్పుడు additional benefit అవుతుంది. అసలు లేనప్పుడు రెండు రూపాయలువస్తే అది additional benefit అవుతుంది 20 రు॥ ఉన్నచోట 50 రూపాయలు వస్తే additional benefit ఉన్నదన్నమాటే.

*Sri K. V. Ranga Reddy:* Mr. Speaker, Sir, I move:

"In clause 4, sub-clause (c) after the words 'incurred by them', add the words 'and the additional benefit derived by the ryot'."

*Mr. Speaker*: Amendment moved.

*Mr. Speaker:* The question is:

'In clause 4, sub-clause (c) after the words 'incurred by them', add the words 'and the additional benefit derived by the ryot'."

The amendment was adopted.

*Sri Vavilala Gopalakrishnayya:* Sir, I move:

"Add the following at the end of clause 4:

'And collected after three years of the enjoyment of the benefit'."

*Mr. Speaker:* Amendment moved.

శ్రీ కె. వి. రంగారెడ్డి :- దానిని నేను అంగీకరించడం లేదు.

*Mr. Speaker*: The question is:

"Add the following at the the end of clause 4:

'And collected after three years of the enjoyment of the benefit'."

The amendment was negatived.

*Sri P. Sundarayya:* I demand a poll, Sir.

The House divided : Ayes 21 : Noes 64.

The amendment was negatived.

శ్రీ జి. ఎల్లమందా రెడ్డి అధ్యక్షా, "ప్రభుత్వం ఆ estates ను తీసుకొన్న తరువాతనే ప్రాజెక్టులను నిర్మించినట్లయితే additional wet assessment ను levy చేస్తుంది" అని objects and reasons లో ఉన్నది అది క్లాజులలో పొందుపరచలేదు అందువల్ల దానిని క్లాజులో పొందుపరచడం మంచిదని నా అభిప్రాయం

Sir, I move :

"In line 5 of clause 4 after the words 'improved by an irrigation scheme executed by the Government', insert the words 'after they had taken over the Estates'."

*Mr. Speaker :* Amendment moved.

*Sri G. Yellamanda Reddy* : In the Statement of Objects and Reasons, the Government have stated thus : "This clause therefore amends section 23 of the Abolition Act, so as to enable the Government to levy during the said period additional wet assessment in all cases where the Government had, after they had taken over the estates, either constructed new irrigation sources or improved the existing sources so as to provide additional facilities of water supply to the ryots."

దీనినిబట్టి యీ విషయం క్లాజులో ఉండకపోతే అన్నిటిమీద తీరువా జాస్తి వేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉంటున్నది. Settlement Operations ప్రకారమే యీ పని జరుగవలసియున్నది. ఏ ప్రభుత్వం ఖర్చుచేసినా.... ప్రభుత్వం అంటే ఏ ప్రభుత్వమైనాసరే ...రాబట్టుకోవలసి ఉంటుంది. కాబట్టి నా సవరణ అంగీకరిస్తే objects and reasons లో చెప్పినదానికి అనుగుణంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం అంగీకరిస్తుందని భావిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— అసలు taken over estates కాకపోతే additional wet assessment ను levy చేయడానికి అధికారం ఉన్నదా? అసలు estates ను తీసుకుంటేకదా execute చేసేది? Estates ను ప్రభుత్వం తీసుకోకుండానే చొరబడి ప్రాజెక్టులను కడుతుందా?

శ్రీ జి. ఎల్లమందారెడ్డి :- Estates ను తీసుకున్న తరువాత ప్రాజెక్టు కడుతేనే తీరువా జాస్తి వేయాలి. ఇది క్లాజులో చేర్చకపోతే అన్నిటిమీద తీరువా జాస్తి వేసే ప్రమాదమున్నది. కాబట్టి కొత్తగా ప్రాజెక్టును కట్టినప్పుడే additional wet assessment వేయాలని నా ఉద్దేశం.

మిస్టర్ స్పీకర్ :- దీనిని ఉపముఖ్యమంత్రిగారు ఒప్పుకుంటున్నారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి :- అధ్యక్షా, ఈ సవరణ తీసుకోబడిన ఎస్టేట్లకే సంబంధించినది. సెటిల్మెంటు అయినతరువాత ఆ ప్రకారమే జరుగుతుంది. ఈ మధ్యకాలం విషయమై వేరేమార్పు అవసరంలేదు.

*Mr. Speaker*: The question is :

"In line 5 of clause 4 after the words 'improved by an irrigation scheme executed by the Government', insert the words 'after they had taken over the Estates'."

The amendment was negatived.

*Mr. Speaker*: The question is :

That clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 as amended, was added to the Bill.

Clause 5.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, ఏ పరిస్థితులలోను ఇవ్వవలసిన compensation ఎక్కువ కాకూడదని నా సవరణలోని ఉద్దేశం.

Section 27 (4) reads thus: "One-third of the average net annual miscellaneous revenue derived from all other sources in the estate specified in section 3, clause (b) but not including lands in respect of which the landholder is entitled to a ryotwari patta, as ascertained under section 30;"

Therefore, I move:

"Add the following proviso to clause 5:

'Provided there shall not be any enhancement of the basic quantum of compensation because of clause 5."

*Mr. Speaker*: Amendment moved.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: – 'ఇది రివెన్యూ డిమాండులో వస్తుంది; అందులో పెట్టడానికి వీలుగా వేరే head క్రింద పెడుతున్నాము కాని వేరే ఏమీ లేదు; ఇవ్వవలసిన compensation ఎట్లాగూ పెరుగదు' అనే stand ప్రభుత్వం తీసుకుంటున్నది. నిన్న చెప్పిన explanation లో కూడా అదే చెప్పారు. Basic annual sum calculation గురించి సెక్షన్ 27 లో చెప్పారు. సెక్షన్ 27 (iv) ఈ విధంగా ఉంది: "One-third of the average net annual miscellaneous revenue derived from all other sources in the estate specified in section 3, clause (b) but not including lands in respect of which the landholder is entitled to a ryotwari patta, as ascertained under section 30;

ఇక్కడ including water-cess not consolidated with the assessment under section 22 అని పెట్టాలని అంటున్నారు. Basic annual sum అని ఎట్లాగూ కలుపుతున్నాముకనుక పెరిగేది ఏమీలేదు. వేరే head క్రింద పెట్టడానికే తెస్తున్నాము అనే వాదన చెబుతున్నారు. రైత్వారీ డిమాండులోనే ఉన్నట్లయితే ప్రభుత్వానికి ప్రత్యేకమైన advantage ఉంది. అప్పుడు compensation పెరగకుండాకూడా ఉంటుంది. మినహాయింపులున్నాయి చూడండి–less deductions specified therein అన్నారు. క్లాజు 28 లో deductions ఏమిటో చెప్పారు. Section 28 (2): The deductions-eferred to in section 27, clause (i) and (ii), shall be—

(a) five per cent of the gross annual ryotwari demand as computed above in respect of the lands referred to in the said clause (i) or (ii), as the case may be, on account of establishment charges, deficiencies in collection and the like; and

(b) three and one-third per cent of such gross demand on account of the maintenance of irrigation works in the estate."

దానినిబట్టి రైత్వారీ డిమాండులో $8\frac{1}{3}\%$ తగ్గించడానికి వీలుగా ఉంటుంది. Miscellaneous Head లోనికి transfer చేయడంవల్ల $8\frac{1}{3}\%$ తగ్గించ

డానికి వీలులేకుండాపోతుంది, అది ప్రభుత్వానికి నష్టం. మాకు నష్టం ఉండదు అని చెబుతున్నపుడు ఆ విధంగా క్లాజులో వ్రాయడం అవసరం. Basic quantum of compensation పెరుగకుండా ఉండాలంటే నా సవరణను accept చేయాలి, లేకపోతే inconsistent గా ఉంటుంది. రైత్వారీ డిమాండులో (i) లో వసూలు చేసేది (iv) క్రిందకు మారుస్తున్నారు ఈ రకంగా మార్చడంవల్ల 8 1/3% తగ్గవలసింది తగ్గకుండా పోతుంది. అసలు ఒరిజినల్ యాక్టులో కూడా జమీందారులకు ఏ విధమైన హక్కు లేకుండా చేయాలనే angle తోనే ఏర్పాటు చేసారు. Accounts adjustment కోసమే దానిని తీసుకు వస్తున్నాము, compensation పెంచడానికి కాదని చెప్తున్నప్పటికి basic quantum of compensation ను తెచ్చి (iv) లో include చేయడంవల్ల తప్పకుండా landholder కు 8 ⅓% advantage వస్తుంది. ఈ రకమైన advantage ఎందుకు కలుగజేయాలి? ఇప్పటికే interim payments ద్వారా 150 లక్షల వరకు జమీందారులకు పెద్ద భూస్వాములకు కట్టిపెట్టడం జరిగింది. Compensation న్ను తగ్గించడానికి మారుగా పెంచేమార్గం ఎందువల్ల ఆలోచిస్తున్నారో నాకు తెలియడంలేదు. Compensation పెరుగదని ప్రభుత్వం చెబుతున్నపుడు నా సవరణను తప్పక ఆమోదించాలని కోరుతున్నాను.

*Mr. Speaker*: Clause 5 reads: 'In section 27 of the Principal Act, in clause (iv), after the expression 'all other sources in the estate specified in section 3, clause (b)...' Clause (iv) of Section 27 of the Principal Act reads: 'One-third of the average net annual miscellaneous revenue derived from all other sources in the Estate specified in section 3, clause (b)...'

దానికి "including water-cess not consolidated with the assessment under section 22." అనేదానివల్ల కొంత compensation కలుపబడుతున్నది. Is that so?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- మినహాయింపులు ఎప్పుడైతే లేకుండా పోయాయో పూర్వము క్లాజు (1) క్రింద రైత్వారీ డిమాండు నుంచి maintenance charges ద్వారా 3⅓%, revenue collections కోసము 5%, మొత్తము 8⅓% మినహాయించడం జరుగుతుంది. అప్పుడు దానివల్ల స్టేటుకి లాభంవస్తుంది. Miscellaneous క్రింద మారిస్తే రైత్వారీ డిమాండుకి separate head పెడుతున్నామని చెబుతున్నారేగాని actual payment at least by 8 1/3% పెరు

గుతుంది. మొదట రైత్వారీ డిమాండులో యిది include అయితేసరే. Include అయినప్పుడు ఏమి అవుతుంది. దీనిని అట్లాగే ఉంచితే 81/3% పెరుగదు. IV Miscellaneous క్రిందకు మారిస్తే తప్పకుండా పెరుగుతుంది. Director of Settlements నిన్న explain చేశారు. He has made that point clear. దానివల్లవచ్చే advantage ఉన్నది. ప్రభుత్వంజమీందారుకి advantage ఉండేటట్లు decision తీసుకోదలుచుకుంటే categorical గా చెప్పాలి.

*Mr. Speaker*: 'In the case of a Zamindari Estate, the basic annual sum shall be the aggregate of the sum specified below.' There are four sub-clauses. Sub-clause (iv) reads: 'One-third of the average net annual miscellaneous revenue derived from all other sources in the Estate specified in Section 3, clause (b).' అని ఉన్నది. "Including water-cess not consolidated with the assessment under section 22." అని చెప్పడం వల్ల basic annual sum పెరుగుతున్నట్లు కనపడుతుంది. నిజమేనా?

శ్రీ కె. వి. రంగారెడ్డి: పెరగడంలేదు మొత్తం ఆదాయము మీద వారికి ఇవ్వవలసిఉంది. కాని Law Department వారు water tax ఏదైతే ఉందో అది అందులో చేరదని ఆక్షేపణ చేసినారు కనుక అది స్పష్టంచేయడానికే ఈ క్లాజు చేర్చబడింది. కాని computation చేసేటప్పుడు కొన్ని taxes మినహాయింపులు యివ్వవలెనని యీ చట్టములో ఎక్కడా ఒప్పుకోలేదు. మొత్తం ఆదాయం 3 సంవత్సరముల average మీద యివ్వవలెనని సూత్రము ఒప్పుకోబడ్డది. అందులో water tax మినహాయించబడలేదు ఎక్కడా. కాని అందులో స్పష్టంగా లేదు. కనుక స్పష్టంచేసినాము. అంతే కాని water tax మినహాయించి మిగతాదానిపైన computation యిస్తుందని ఎక్కడాలేదు. ప్రభుత్వం ఉద్దేశంకూడా మొత్తం ఆదాయంమీద వారికి ఇవ్వవలెనని ఉన్నది. మా మిత్రులుచెప్పిన ప్రకారంగా అందరి విషయములో ఒకే విధమైన న్యాయం చేయవలసి ఉంటుంది. బీదవారైనా ధనవంతులైనా అందరివిషయములో మనం ఒకే పద్ధతిని అవలంబించవలసి ఉంటుంది. ఒక విషయం గురించి పరిష్కారం చేసేటప్పుడు ఒకరికి ఎక్కువలాభం కలుగుతుంది, ఒకరికి తక్కువలాభం కలుగుతుంది. అని ప్రభుత్వం ఎప్పుడూచూడదు న్యాయంగా ఉన్నదాలేదా అనేదృష్టితోనే ప్రభుత్వము చూస్తుంది. మూడు సంవత్సరముల average మీద compensation యిచ్చే సిద్ధాంతాన్ని ఒప్పుకున్న తరువాత Law Department వారు taxes స్పష్టముగా

లేనప్పుడు చేరదు అన్నారు ప్రభుత్వ ఉద్దేశము taxes మినహాయింపుతో computation చేయవలెననికాదు. Taxes కలిపే computation చేయవలెనని. కనుక ఆ tax గురించి స్పష్టంచేసినాము. అంతేకాని వేరే ఏమీలేదు. భూస్వాములకు ఎక్కువ ఇవ్వాలనీ, రైతులమీద భారంవేయాలనీ కాదు. దీనివల్ల రైతులమీదభారం వేయడంలేదు. రైతులు ముందు ఏమిఇచ్చారో అదేయిస్తున్నారు కాని దానిని compensation లో చేర్చవలెనా లేదా అనే విషయం స్పష్టం చేస్తున్నాం. క్రొత్తగా మేము ఇవ్వడంలేదు. కనుక ప్రభుత్వం పెట్టిన amendment అదే విధంగా ఉండాలి. దానికి వ్యతిరేకంగా ఉండే సవరణను అంగీకరించను.

మిస్టర్ స్పీకర్ : ఇదివరకు వారికి ఇచ్చే compensationలో 'water cess consolidated with the assessment under section 22' మాత్రమే తీసుకుంటున్నారు. Consolidate అయిపోయింది కనుక వాళ్ల basic annual sum లో వాళ్ళకు వచ్చే compensation లెక్కవేసుకోవడం లేదు.

Now, on the advice of the Law Department, you want to put it so as to give benefit to the landholders. అన్యాయమా న్యాయమా అనే question లేదు. You want to make it clear that other water tax also where it is consolidated. సరే అయిపోయింది. The other water tax which the Zamindar is collecting separately from the land revenue also you want to include in the compensation with reference to the calculation of the basic sum. So, let us be clear about it, whatever be the intention of the Legal Department. The Legal Department is only a limb of the Government and it cannot say anything against the wishes of the Govenment. If the Government wishes that other water-tax also not consolidated with the dry assessment should be included, then the Law Department would act accordingly. Therefore, is it the intention of the Government to increase the compensation to be paid to the Zamindars? If you want to do it on the ground that some injustice has been done to them, all right, you can do it.

శ్రీ పి. సుందరయ్య: అధ్యక్షా, ఇక్కడ clear గా వారి intention కనపడుతున్నది. మీరు అన్నట్లు జమీందారులకు నష్టపరిహారం అదనంగా ఇవ్వాలనే

ఉద్దేశంతోనే యీ క్లాజు తీసుకువచ్చారు నిన్నమేము యిక్కడ మంత్రిగారు announce చేసినట్లు కూర్చున్నప్పుడు కూడా clearగా అదేవిషయం చెప్పారు. ఇప్పుడు వారు చెప్పినవిషయం : Water assessment—regular water assessment కాదు ఇది. తీరువజాస్తి ఫసలిజాస్తి క్రింద జమిందారీ ప్రాంతాలలో చెరువులున్నాయి. మన ఇరిగేషను Act ప్రకారం 5 ఏండ్లు continuousగాసాగు కాకపోతే అది wet land క్రింద కాదు dry land క్రింద పరిగణించడం జరుగుతుంది.జమీందారుచెరువులనుబాగుచేయలేదు.ఆభూములకుdry rateఇవ్వడంఅవుతుంది.దానివల్ల జమీందారు basic income తగ్గుతుంది. దాని పర్యవసానం ఇప్పుడున్న Act ప్రకారం calculate చేసేటప్పుడు compensation తగ్గుతుంది. కానిజమీందారు ఇది dry అని settlementలో categorise చేసినప్పటికీ—5 ఏండ్లలో ఒకటి రెండు సంవత్సరములు చేసి ఉంటారు. ఇదివరకు జమీందారులు తీరువజాస్తి, ఫసలీజాస్తి అనే పేరుతో ఏరకంగా వసూలు చేసేవారో ఇప్పుడున్న Actలో కూడా Miscellaneous Incomeలో దానినిచేరిస్తే జమీందారుకి పెద్దనష్టంలేదు కాబట్టి ఆరకంగా చేర్చడం జరిగింది. అయితే నిన్న వారు చాలాచెప్పారు రైత్వారీరేటుక్రింద wet land క్రింద classify చేస్తే జమీందారుకి water cess అదనంగావస్తుంది. అందుచేత miscellaneous కంటె దానిక్రింద ఉంచడం మంచిదన్నారు. సరే ఆఖరుకు Bill యొక్క Statement of objects and reasons లో కూడా యీ విధముగా చెప్పారు.

"The Statement of Objects and Reasons in relation to clauses 5 and 7 reads: 'As water rate which the land-holders were deriving by Theerva-Jasti and Fasli-Jasti prior to the notified date in their estates would not form a component part of the settlement dry rate introduced under section 22; the water rate cannot be taken into account for calculation of the basic annual sum under clauses (i) and (ii) of section 27 or under clauses (i) and (ii) of section 31 of the Abolition Act. As, however, such water rate formed part of the miscellaneous revenue derived by the landholders from the estates concerned prior to the notified date within the meaning of sections 27 (iv) and 31 (iv) of the Abolition Act, the Government consider it equitable to take into account such water rate for the computation of the basic annual sum and compensation payable to the landholders."

ఇదివరకు తీరువా జాస్తి, ఫసలీ జాస్తి అనే దానిని ఒక రకముగా calculate చేసేవారు. ఆ రకముగా calculate చేస్తే వాళ్ళకు రావలసినంత నష్టపరిహారము న్యాయముగా రాదు కాబట్టి ఇంకొక పద్ధతి ప్రకారము calculate చేస్తామని సవరణ తెచ్చారు. ఈ క్లాజు ఇదివరకు జమిందారులకు ఇస్తున్నదానికన్న అదనముగా నష్టపరిహారము ఇచ్చేదాని కోసము తోడ్పడుతుంది తప్ప ఇంకొకటి కానేకాదు ఇప్పటికే 7 1/2 కోట్లు ఇచ్చాము, 10 కోట్లు ఇచ్చాము ఇంకొక 50 లక్షల కొరకు ఇంత దెబ్బలాట ఎందుకు అని చెప్పవచ్చు. కాని ఇదివరకు ఇచ్చిన దానికన్న ఇంకా ఎక్కువగానే ఇస్తున్నారని మా ఉద్దేశము. ఈ Act illegal అని ఎవరైన అన్నారా? ఏ కోర్టు అయినా hold చేసినదా unless that provision is incorporated 11 ఏళ్ళదాక ఆ చట్టం quite legal గానే వుంది. ఈ రోజు వచ్చేటప్పటికి జమీందారులకు నష్టపరిహారము ఇవ్వకుండా వుంటే equitable కాదు. Equitable చేసే దానికి దీనిని చేస్తున్నామని చెప్పేవాదన సరియైనది కాదు. ఈ బిల్లు విషయమై మీ దృష్టికి, మంత్రిగారి దృష్టికి మరొకసారి తేదలచుకొన్నాను. 1948లో Estates Abolition Act pass అయింది. అయినప్పుడు 2, లేక 3 ఏళ్ళలోనే—మహా ఆలస్యమైతే 5 ఏళ్ళ లోపలనే complete గా settlement అయిపోతుంది ఆ Act ప్రకారము నష్టపరిహారము ఇవ్వవలసి వుంటుందనే basis మీద వెళ్లాం. ఆ ప్రకారము settlement complete అయి నష్టపరిహారము చెల్లించే లోపల interim payment అని ఒక clause పెట్టారు. దానివల్ల వచ్చే నష్టము చూడండి. 1948 Abolition Act ప్రకారము వారి basic annual sumను ఆధారము చేసుకొని నష్టపరిహారము క్రింద సగము Tribunalలో deposit చేయడము జరిగింది. అలా చేయడమే కాకుండా settlement అయి లెఖ్ఖలు చూసే లోపల ప్రతి సంవత్సరము basic annual sumలో సగము interim payment క్రింద ఉచితముగా ఇవ్వడం జరుగుతోంది. ఆరకముగా ఉచితముగా ఒక కోటి 49 లక్షలు ఇవ్వడం జరిగింది. ఇది total నష్ట పరిహారములో రాదు. ఏ రెండు, మూడు ఏళ్లో interim relief ఇవ్వవలసినది. మనము అనుకొన్న దానికన్న ఎక్కువ ఇచ్చాము కనుక వీలున్నట్లయితే నష్టపరిహారము తగ్గించే దానికి చూడవలసినది పోనిచ్చి, ఆ ఇచ్చినదే కాకుండా ఇంకా అదనముగా ఇవ్వాలని తీసుకొని రావడము ఏ రకముగాను కూడ equity కానే కాదు. ఈ ఒక కోటి 49 లక్షలలోను చిన్న Estatesకు కొంచెము ఎక్కువ పోయిందా అంటే లేదు, 3 వేల రూపాయల basic annual payment వున్నవారు ఒక రకము. 50 వేల రూ॥ల basic annual payment వున్న category ఇంకొకటి. ఇప్పుడు pay చేసిన ఒక

కోటి 40 లక్షలలో major portion పెద్ద Estates వారికే పోయింది. ఇంత pay చేసినా ఇంకా వారికి న్యాయము జరుగలేదని water cessను కూడ కలిపి compensation ఎక్కువ చేయాలని తీసుకోవలసిరావడము ఏమాత్రము న్యాయము కాదు కాబట్టి ఈ క్లాజును విరమించుకోవాలని కోరుచున్నాము. డబ్బు వున్నవారికే ఇంకా అదనముగా ఇవ్వాలనే ఉద్దేశము ప్రభుత్వానిది అయితే దానికి మేము చెప్ప గలిగిందేమీ లేదు. డబ్బు వున్నవారికే ఎక్కువ ఇవ్వాలనే ఉద్దేశము ప్రభుత్వానికి లేదనుకొంటాను. అలా ఇవ్వడం ప్రభుత్వ ఉద్దేశ్యమైతే చెప్పమనండి. మేము చేయగలిగిందేమీ లేదు. ఒక కోటి 50 లక్షలలోను major estates వారికే ఎక్కువ ఇవ్వడం జరిగింది. Major estates లోనే నీటి వసతులు ఎక్కువగా వుంటాయి కాబట్టి water cess పేరుతో చెరువులు ఎంపికపోయి వున్నాసరే— 5 సంవత్సరములకొక పర్యాయమైన తీరువా జాస్తి ఫసలీ జాస్తి తీసుకొన్నాము కాబట్టి ఇంకా లాభకరముగా నష్ట పరిహారము వారికి చెల్లించే దానికి తెస్తున్నామని ప్రభుత్వమన్నట్లయితే మేము వ్యతిరేకించకుండా వుండేదానికి అవకాశము లేదు. అందుచేత ఇంకా జమీందారులకు లాభకరముగా వుండేటట్లు చేయడము ఏ విధము గాను న్యాయముకాదు. సోషలిస్టు సమాజమని చెపుతూ, తారతమ్యాలను తొలగించాలని చెపుతూ, ఈ రోజున ఏ ప్రజాశిక అమలు జరుపలేకన్నా డబ్బులేదని చెప్పతూ, ప్రజల మీద అదనపు పన్నులు వేస్తూ compensation ఎక్కువ ఇవ్వడం న్యాయము కాదు. క్లాజు 4లో చూశాము. అక్కడ ఏదో చెరువు కట్టాం. అదనపు పన్ను వేయాలి అన్నారు. రైతులకు అదనపు పన్ను; జమీందారులకు అదనపు నష్టపరి హారము అనే సూత్రం ఏరకముగా గవర్నమెంటు సమర్థించుకొంటుందో అర్థము గావడము లేదు. Settlement అయిన తరువాత దెయ్యమంటే నిరాకరిస్తున్నారు. ఏ దృష్టితో చూసినా ఈ క్లాజు న్యాయము కాదు కాబట్టి విరమించుకోవాలని కోరు తున్నాను.

*శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు: ఈ విషయములో మరొక point చెప వలసి యున్నది. ప్రభుత్వ దృష్టితో దీనిని చూసుకొన్నట్లయితే, వారు classi- fication అన్నప్పటికి, classification మారుతున్నందువల్ల రావలసిన deduc- tions ప్రభుత్వానికి రావు. అందువల్ల ఇవ్వవలసిన డబ్బులో 8½ percen- ప్రభుత్వానికి రాకుండా నిలిచిపోతుంది. ఆ విధముగా ప్రభుత్వానికి నష్టము. అందు వల్ల ఏవిధముగా చూసినా ప్రభుత్వానికి నష్టముగా వుంటుంది. కాబట్టి దీనిని విరమించుకోవాలని కోరుతున్నాను.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి: Objects and reasons లో ఒక ప్రమాదకర విషయమును వ్రాశారు. నష్టపరిహారము జాస్తి చెయ్యాలనే ఉద్దేశముతోనే దీనిని తీసుకొని వచ్చారు. ఇక్కడ తీరువా జాస్తి–ఫసలి జాస్తి లెక్కలోకి తీసుకోలేదని చెప్పారన్నమాట. ఇవాళ మన రెవెన్యూ మంత్రిగారు, మన ఉద్యోగస్థులు ఒక గొప్ప విషయాన్ని కనిపెట్టినారు కాని ఆరోజునవున్న మంత్రిగారు, రెవెన్యూ డిపార్టుమెంటు తెలియక విడిచిపెట్టలేదు. తీరువా జాస్తి అంటే అర్థమేమిటి? ప్రాజెక్టుక్రింద ఆయకట్టు register అయివుండి, ఎప్పుడో ఒకసారి నీరు వస్తే తీరువా జాస్తి కట్టుతారన్నమాట నెల్లూరు జిల్లాలో ఒక ప్రాజెక్టుక్రింద ఆరువేల ఎకరాలు registered ఆయకట్టు వుంటే ఆ ఆరువేల ఎకరాలకు తీరువా జాస్తి లెక్కలలోవున్నదన్నమాట. ఎప్పుడో ఒకసారి కట్టిన తీరువా జాస్తినికూడ లెక్కకట్టి దానిని ఇవాళ basic minimum గా compute చేయడానికి తీసుకొంటామన్నట్లయితే నష్టపరిహారము పెరగడానికి ఎంత అవకాశముందో మంత్రిగారు ఆలోచించలేదని విచారిస్తున్నాను. జమీందారులు వారి హయాములో చెరువులు బాగుచేయించలేదని, వున్న చెరువులను పాడుపెట్టారనియు, అందువల్ల ప్రజలు జాస్తిశిస్తులు చెల్లించి బాధపడ్డారనియు ప్రకాశంగారి రిపోర్టువల్ల clear గా తెలుస్తుంది. అందరికీ సమానము చేస్తామని objects and reasons లో ఒక ముక్క వ్రాసి జాస్తిగా ప్రజలనుంచి, రైతులనుంచి–శిస్తులు వసూలు చేస్తున్నారు Settlement అంతా అన్ని రాష్ట్రాలలోను అయిపోయింది. Estates Abolition Act 10, 12 సంవత్సరములుగా అమలు పరచారు. ఈ రోజున final computation ఇచ్చే సందర్భములో లెక్కచూసి ఇంకా కొన్ని లక్షలు కట్టబెట్టాలనే దురుద్దేశముతో ఇలాంటి చట్టాన్ని amendment ద్వారా తీసుకొని రావడము విచారకరమైన విషయము. లెక్క వేసినట్లయితే సుమారు 60 లక్షలపైన అదనముగా జమీందారులకు ఇవ్వవలసి వస్తుందనే ఆలోచనగా వుంది. ఈ విషయాన్ని మంత్రిగారు జాగ్రత్తగా ఆలోచించాలని మనవిచేస్తున్నాను. Objects and reasons లో ఈ విషయము వ్రాసివుంది. "It is stated in the Statement of objects and Reasons: As however such water rate formed part of the miscellaneous revenue derived by the landholders from the estates concerned prior to the notified date within the meaning of sections 27 (iv) and 31 (iv) of the Abolition Act, the Government consider it equitable to take into account......" అని ఒక ప్రక్క చెబుతూ రెండో ప్రక్క ఎందులో కూడా చేరుస్తామని చెప్పటంలో అర్థంలేదని మనవిచేస్తున్నాను. 'As water rate which the land holders were deriving by

theerva-Jasti and Fasli-Jasti prior to the notified date in their estates would not form a component part of the settlement dry rate...' ఇది చాలా ముఖ్యమైన విషయం. ఈ విధంగా వదిలిపెట్టబడిన విషయాన్ని ఈరోజు తీసుకవచ్చి ఇక్కడ చేరుస్తామని చెప్పటం మంచిదికాదు ఏదో ఒక చెరువుకిర్ింద కొన్ని వేల ఎకరాలు సాగవుతున్నాయి కనుక అది తీరువా జాస్తికిర్ింద కాని, ఫసలి జాస్తికిర్ింద కాని రిజిస్టరులో note అయినప్పుడు మొత్తంగా జమీందారుకు నష్టపరిహారం ఇస్తామని చెప్పటం చాల అన్యాయమని మనవిచేస్తున్నాను. రైతాంగం ఎంతో ఆందోళనచేసి జమిందారీ రద్దుబిల్లును సంపాదించుకొన్న పిదప, ఈరోజు ఈవిధంగా మరల జమిందారులకు నష్టపరిహారాన్ని ఇవ్వటానికి వారు ఒప్పుకోరని మనవిచేస్తున్నాను. దీనివల్ల రైతాంగానికి నష్టం లేదని మంత్రిగారు చెప్పారు. మరి ఈడబ్బు ఎక్కడినుండి తెచ్చిఇస్తారో అర్థం కావటంలేదు. అందుచేత రైతులకు నష్టం కలుగదని చెప్పటం విచిత్రంగా వుంది. కనుక మంత్రిగారు దీనిని ఉపసంహరించుకోవాలని మనవిచేస్తున్నాను.

*Mr. Speaker :* One third of the average net annual miscellaneous revenue derived from all other sources in the estates specified in section 3, clause (b) అన్నప్పుడు దానిలో ఏదైనా doubt వున్నదేమో చూచుకోవాలి. Sub-clause (b) లో communal lands, porambokes, other non-ryotwari lands, waste lands, pasture lands, lanka lands, forests, mines, minerals, quarries, rivers, streams, tanks and irrigation works. Rivers and streams, tanks and irrigation works కిర్ింద వచ్చి, ఇదివరకే claim చేసే అధికారం వారికి వుండి, అది వివాదాస్పదముగా వుంటే దానిని clear గా చెప్పటానికి ఇది తెస్తున్నారా అనే point ఒకటి వున్నది.

శ్రీ కె. వి. రంగారెడ్డి : Clear చేస్తున్నాము కాని కొత్తగా నేడు ఏమీ ఇవ్వటంలేదు.

మిస్టర్ స్పీకర్ : Rivers and streams, tanks and irrigations works కిర్ింద ఇదివరకే claim చేసే అధికారం వున్నప్పటికీ, ఆ విషయం law లో clear గా లేకపోవటంవల్ల ఇప్పుడు clarify చేస్తున్నారా ? అది కాక additional గా ఇవ్వటానికి కొత్తగా పెడుతున్నారా ? ఈ రెండు విషయాలను explain చేయండి.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి : Point of clarification, Sir. ఇది clarification అయితే దీనిద్వారా compensation 60 లక్షల రూపాయల వరకు పెరుగుతుందా ? పెరగదా ? ఈ విషయం ఆలోచించారా ? లేదా ? ఈ విషయాలు మంత్రిగారు తెల్పాలని కోరుతున్నాను.

*శ్రీ కె. వి రంగారెడ్డి : 'అప్పుడప్పుడు water rate తీసుకొన్నట్లయితే ఇందులో చేరదు' అని Law Department వారినుండి ఆక్షేపణ వచ్చినందు వల్ల ఇది తీసుకరాబడింది. నష్టపరిహారం ఇచ్చేటప్పుడు 3 సంవత్సరాల దానిని average గా తీసుకొని దానిలో 1/3 భాగమును ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంతేకాని అందులో ఏ ఆదాయాన్నికూడ మినహాయించాలనే ఉద్దేశం ప్రభుత్వమునకులేదు. Law department వారి ఆక్షేపణను అనుసరించి ఆ విషయం స్పష్టం చేయాలనే ఉద్దేశంతో చేశాము. కాని ఇదివరకు ఇవ్వని వాటికి ఈనాడు కొత్తగా ఇవ్వాలనే ఉద్దేశంతో ఇది చేయడంలేదు. గౌ॥ సభ్యులు ఇదివరకు ఇచ్చిన 1,16,00,000 రూపాయలుగాక యింకా అదనంగా ఇవ్వటానికి మేము ప్రయత్నిస్తున్నట్లుగా భావిస్తున్నారు. అది పొరబాటు. ఈ విషయంలో యింకా ఫైనల్ డెసిషన్ కాలేదు. ఏదో కొంత ప్రొవిజినల్ కమ్యుటేషన్ ఇస్తున్నారు. దానిలో సగమే ట్రిబ్యునల్‌లో జమకట్టారు. మిగిలిన సగము సెటిల్‌మెంట్ అయినతరువాత ఇస్తామని చెప్పారు. అందుచేత సెటిల్‌మెంట్ అయిన తరువాతనే ఎంత కమ్యుటేషన్ ఇవ్వాలనే విషయం నిర్ణయింపబడుతుంది. అప్పుడే ఆ విషయం ఫైనలైజ్ అవుతుంది. ఇంతవరకు water rate ఇవ్వలేదు. Water rateను కలిపి హెచ్చుగా ఇస్తున్నారని అనుకోవటం పొరబాటని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ప్రొవిజనల్ కమ్యుటేషన్స్ ఇస్తున్నారు. అది ఎక్కువ వుంటే మినహాయించవచ్చు. తక్కువ వుంటే యింకా ఎక్కువగా ఇవ్వవచ్చు. అందుచేత గౌరవ సభ్యుల అభిప్రాయం సరైనది కాదని మనవి చేస్తున్నాను. సెక్షన్ 27లో చూపించిన ప్రకారం అప్పుడప్పుడు తీసుకొన్న water ratesను దీనిలో చేర్చే అవకాశం లేదు. ఆ విషయాన్ని స్పష్టంగా చెప్పాలనే ఉద్దేశంతోనే ఇది తీసుకు వస్తున్నాము. కనుక గౌరవ సభ్యుల సవరణలను ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను.

*శ్రీ పి. సుందరయ్య : మన ముందు Objects and Reasons వున్నాయి. వాటిని ఒక్కసారి చదివితే విషయం స్పష్టపడుతుంది. ఏ ఉద్దేశాలను దృష్టిలో పెట్టుకొని వారు వాటిని వ్రాశారో నాకు తెలియటం లేదు. మనలను బురదలో తోయటానికి ఉద్యోగులు వాటిని వ్రాశారో ? లేక విషయాలన్నీ సమగ్రంగా తెల్పుకోకుండానే వ్రాశారో నాకుతెలియటం లేదు. ఎక్కువ చేస్తామని ఇక్కడ

clearగా వ్రాసివున్నప్పటికీ అది కాదని మంత్రిగారు చెప్పటంలో అర్థంలేదని మనవి చేస్తున్నాను దీనివల్ల జమిందారులకు ఎక్కువ నష్టపరిహారం వస్తుందని నిన్న మంత్రిగారు చెప్పారు. ఈ రోజు అదికాదని చెబుతున్నారు. అంటే ఇందులో వ్రాసింది తప్పని చెప్పితే మంచిది. లేదా ఎక్కువ ఇవ్వటం లేదు అని చెప్పాలి. అలా చెప్పేటట్లయితే మా amendment ను అంగీకరించాలి తీరువ జాస్తి, ఫసలి జాస్తిని రూల్స్ ప్రకారం Basic annual estimationలో include చేయకూడదు. "As however such water rate formed part of the miscellaneous revenue derived by the landholders from the estates concerned prior to the notified date within the meaning of Sections 27 (iv) and 31 (iv) of the Abolition Act, the Government consider it equitable to take into account such water rate for the computation of the basic annual sum and compensation payable to the landholders." అని స్పష్టంగా ఇంగ్లీషులో వ్రాయబడింది. తీరువా జాస్తి, ఫసలి జాస్తిని basic annual sumలో include చేయటానికి సెక్షన్ 22 ప్రకారం వీలులేదు ఆ పరిస్థితి వున్నందువల్ల miscellaneous revenue క్రింద water cessను 3-(b)కి కలుపుతూ compensation పెంచుతున్నామని చెప్పవచ్చు. కాంగ్రెసు పార్టీ వారికి మెజారిటీ వుంది కాబట్టి మేము జమిందారులకు నష్ట పరిహారం ఇవ్వటానికి ఇది తెస్తున్నామని చెప్పి దానిని pass చేయించుకోవచ్చు. మెజారిటీ వుంది కాబట్టి వారేదైనా చేయవచ్చు. అంతేగాని అదనంగా మేము ఇవ్వటం లేదు అని చెప్పే టప్పుడు ఈ క్లాజు వుండవలసిన అవసరంలేదు. Actలో ఒక విషయం వ్రాసి. ప్రభుత్వ ఉద్దేశం అది కాదని చెప్పటంలో అర్థం ఏమీ లేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ సుందరయ్యగారు చెప్పినది సరికాదు. ఇందులో "As water rate, which the landholders were deriving by Thirva Jasti and Fasli Jasti prior to the notified date in their Estates, would not form a component part of the settlement of dry rate" అని ఉన్నది. అంటే dry rate లో భాగము కాదు. "Introduced under section 22" అంటే additional అన్న మాట. Consolidate అయినది dry rate లోకే వచ్చేసింది. Dry rate cannot be taken into account for calculation of the basic annual sum under clauses (1) and (2) of Sec. 27-Sec. 31 లోని Clauses (1) and (2) dry rate కు సంబంధించినవి. కాబట్టి దాని క్రిందకు రాదు. కాని "as, however, such water rate forms part of the

miscellaneous Revenue derived by the landholders from the Estates concerned prior to the Notified date within the meaning of Sec. 27 (4) and Sec. 31 (4). ఇది ఇప్పుడు తీసుకునేది మూడవది కాబట్టి దీనికిందకు వస్తుంది కాని, దానికిందకు రాదు. Government consider it equitable to take into account such water rate for the computation of the basic annual sum and compensation payable to the landholders. అంటే అది వస్తుందని ఇదివరకే మా అభిప్రాయము clear చేస్తున్నామని దీని అర్థం. అసలు ఈ సొమ్ము ఇవ్వకుండా ఉంటే నాకు సంతోషమే. దానికి నాకు అభ్యంతరములేదు. ఎందుకు ఇవ్వాలని అంటున్నాను. కాని Question of Law తీసుకునేటట్లైతే ఇది dry rate క్రిందకు రాదు. ఇది Miscellaneous క్రిందకు వస్తుంది. ఇది clear చేస్తున్నామని చెప్పడముతప్ప మరొక అర్థము ఏమీలేదు. If you want you may press it. But I have nothing to say about this.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, బహుశః ఇది Ryotwari demand లో include అయి ఉంటుంది అనే explanation చెబుతూ, Director of Settlement కూడ ఇది Ryotwari Demand లో include అయి ఉంటుందని, అందులోనుంచి ఇది accounting కోసము Miscellaneous Demand క్రింద వేరే యింకొక item అని చెప్పారు. దీనిని అందులోనుంచి తొలగిస్తే ఏమి అవుతుందంటే, ఈ 8 1/3% మినహాయింపు మినహాయించకుండా ఉండడమువల్ల మొత్తముమీద basic compensation యొక్క quantum పెరిగిపోతుంది.

*Mr. Speaker* : As a lawyer I must tell you that this is a doubtful matter. ఎందుకంటే 'from rivers, tanks' అన్న తరువాత అది జమీందార్లకు పోతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అలాంటి అనుమానము ఉన్నది గనుకనే చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జమీందార్ల తరఫున నన్ను లాయరుగా పెట్టుకుని argue చేయమంటే, వారికి favourable point ఉన్నదని argue చేయగలను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : Quantum of compensation పెంచడము కాదని, ముఖ్యమంత్రి గారు ఇక్కడనే ఉన్నారు, వారిని చెప్పమనండి.

వారు చెప్పలేకపోతే, మరొకసారి Cabinet లో ఆలోచించి చెప్పమనండి. ఈ బిల్లును రేపో ఎల్లుండో తీసుకోవచ్చు. ఇంతలో మునిగిపోయేది ఏమీలేదు. ఇది 66 లక్షలకు తక్కువకాకుండా పెరుగుతుందని గ్యారంటీగా చెప్పగలను. Ryotwari Demand లో include అయిఉంటే Director of Settlement చెప్పిన దానిని ఆధారంగా తీసుకుని చూస్తే అప్పుడు ఇది పెరుగదు దానిలో ఒక sub head గా పెట్టుకోమనండి అట్లాకాకుండా దానిని తీసుకునివచ్చి Miscellaneous లో పెట్టారు మినహాయింపులు పోవడముతో ఇది 66 లక్షలకు తప్పకుండా పెరుగుతుంది. దీన్నిబట్టి వారి ఉద్దేశము categorical గా 66 లక్షలకు పెంచడమే తప్ప వేరేమీకాదు. కాదనిచెప్పమనండి. ఈ తీరువ వగైరాలు మాకు వచ్చినా, రాకపోయినా మేము దీనిని అదనముగా వసూలుచేయటానికి ఈక్లాజును కల్పించాము అని చెబితే మాకు వేరే confusion ఉండదు. లేకపోతే దీనివల్ల lot of confusion కనబడుతున్నది.

*Mr. Speaker*:- There is no confusion. But it is a question of clarification of a point which is already there.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: ఇప్పుడు దీనిని Miscellaneous క్రింద ఒక అయిటముగా చేర్చి వసూలుచేసి add చేస్తున్నామంటారా? అలాగైతే అంతా terrible గా పెరిగిపోతుంది. లేదు, అందులోనే sub-divide చేస్తున్నామంటారా? పూర్వము రైత్వారీ డిమాండులో ఉన్నదానిని తీసుకునివచ్చి యిక్కడ పెట్టడం జరుగుతుంది. రైత్వారీ డిమాండులో ఉంటే, 66 లక్షలకు తగ్గుతుంది. కాని దానిని తీసుకుని వచ్చి నాల్గవ అయిటము క్రిందకు తెస్తే 66 లక్షలకు తప్పక పెరుగుతుంది. కాబట్టి అవసరమైతే Cabinet లో మరల ఆలోచించండి. రేపో ఎల్లుండో దీనిని తీసుకోవచ్చును.

మిస్టర్ స్పీకర్ :- అదివీలుకాదు. The point is whether it is a question of clarification or one of wilful addition. It cannot be a wilful addition. But it is a question of clarification. If the Government likes, they may say, "Alright, we do not care" అని చెప్పి దీన్ని తీసివేయవచ్చును. As it is already there, we have to make it clear, so that there will be no legal difficulty hereafter. I cannot give a ruling except to take vote on this—

(Some hon. Members rose to speak)

*Mr. Speaker:* No. Please take your seats. We have talked sufficiently over this matter. I have come to the conclusion that this is a clarification. అట "including" అని అనకపోతే, "excluding" అని చెప్పవచ్చు. అది గవర్నమెంటు యొక్క ఇష్టంమీద ఆధారపడి ఉన్నది. ఇదివరకు ఉన్నదానిలో అది ఉన్నట్లే కనబడుతున్నది. అదివద్దని, తీసివేస్తే, నాకేమీ అభ్యంతరములేదు. ఇదివరకు ఉన్నది కనుక ఇప్పుడు దానిని more clear గా చేశారు.

*Mr. Speaker:* The question is:

"Add the following proviso to clause 5:

'Provided there shall not be any enhancement of the basic quantum of compensation because of clause 5'."

The amendment was negatived.

*Sri P. Sundarayya:* I demand a division, Sir.

The House divided.

Ayes 19 ... Noes 40.

The amendment was negatived.

*Mr. Speaker:* The question is:

"That Clause 5 do stand part of the Bill".

The motion was adopted.

*Sri Pillalamarri Venkateswarlu:* I demand a division, Sir.

The House divided.

Ayes 39 Noes 20.

The motion was adopted.

Clause 5 was added to the Bill.

Clause 6.

*Sri K. V. Ranga Reddy:* I beg to move:

"In explanation I delete the words 'fixed under Section 22'."

*Mr. Speaker:* Amendment moved.

(Pause)

*Mr. Speaker:* The question is:

"In explanation I delete the words 'fixed under Section 22'."

The amendment was adopted.

*Mr. Speaker:* The question is:

"That Clause 6, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 6 as amended was added to the Bill.

Clause 7.

*Mr. Speaker:* The question is:

"That Clause 7 do stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

Clause 8.

*Sri K. V. Ranga Reddy:* I beg to move:

"In explanation I delete the words 'fixed under section 22'."

*Mr. Speaker:* Amendment moved.

(Pause)

*Mr. Speaker:* The question is:

"In explanation I delete the words 'fixed under section 22'."

The amendment was adopted.

*Mr. Speaker*: The question is:

"That Clause 8, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 8 as amended was added to the Bill.

Clause 9.

*Mr. Speaker:* The question is:

"That Clause 9 do stand part of the Bill"

The motion was adopted.

Clause 9 was added to the Bill.

Clause 10.

*Sri K. V. Ranga Reddy*: I beg to move:

"To new section 50-A inserted by this clause, add the following proviso :-

'Provided that if the amount deposited in bonds in pursuance of sub-section (1) of section 54-AA falls short of the remaining half of the amount of compensation estimated under sub-section (1) of section 54-A, an interim payment equal to a sum which bears the same proportion to the basic annual sum as the amount still remaining unpaid out of the total compensation estimated under section 54-A bears to such total estimated compensation, shall be payable from the fasli year aforesaid.' "

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ కె. వి. రంగారెడ్డి : కాంపెన్సేషన్‌లో కొంతపోర్షన్‌కు బాండ్సు తీసుకొంటే, మిగతా పోర్షన్‌కు interim payment ఉంటుంది. అని అమెండ్‌మెంట్.

*Mr. Speaker :* The question is :

"To new section 50-A inserted by this clause, add the following proviso :-

'Provided that if the amount deposited in bonds in pursuance of sub-section (1) of section 54-AA falls short of the remaining half of the amount of compensation estimated under sub-section (1) of section 54-A, an interim payment equal to a sum which bears the same proportion to the basic annual sum as the amount still remaining unpaid out of the total compensation estimated under section 54-A bears to such total estimated compensation, shall be payable from the fasli year aforesaid.' "

The amendment was adopted.

*Mr. Speaker :* The question is :

"That Clause 10, as amended, do stand part of the Bill.

The motion was adopted.

Clause 10 as amended was added to the Bill.

Clause 11.

**Sri Pillalamarri Venkateswarlu :* I beg to move :

"In line 18 of clause 11 after the words 'on receipt of such application the Government' insert the words 'on its own discretion'."

*Mr. Speaker :* Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, ఈ క్లాజ 11 ప్రకారం land holders option ఉన్నది. అటువంటి దానివల్ల కాంపెన్సేషన్‌లో మిగతా సగభాగం original Act లోని 50వ సెక్షన్‌లో చెప్పిన ప్రకారం [illegible] తీసుకొనవచ్చును. కాని ఈ బిల్లులోని 11వ సెక్షన్‌లో చెప్పబడినట్లు

తక్కిన మొత్తమంతా ముందుగా బాండ్సురూపములో తీసుకొనవచ్చును మేము చెప్పేది—బాండ్సులో యివ్వడమనే Principle మంచిదే. కాని అతనికి లాభంగా ఉంటే బాండ్సులో తీసుకొనవచ్చునని, లేకపోతే వద్దు అని—option ఎందుకు యిస్తున్నారో నాకు బోధపడుట లేదు. ఇప్పుడు మనం అభివృద్ధి కార్యక్రమాలలో పురోగమించబోతున్నాము. ఇప్పుడు ప్రభుత్వానికి తగినంత డబ్బు లేదుగనుక బాండ్సు యిస్తామన్నారు. అయితే ఏరూపములో ఇవ్వాలో, ఎన్ని సంవత్సరములలో ఇవ్వాలో,—అది ప్రభుత్వానికి అధికారము ఉండాలి. ఆ discretion ప్రభుత్వానికియిస్తే వెంటనే జమీందారులకు డబ్బు చెల్లించకుండా బాండ్సు యిచ్చి, ఆ డబ్బును developmental programmesకు వినియోగించవచ్చు. అందుకొరకు యిది ఉద్దేశించబడింది. కాని జమీందారులకు యిష్టమైతే తీసుకొంటారు; లేకపోతే లేదు. అంటే వారికి లాభంగా ఉంటే తీసుకొంటారు ఎవరైనా షుగర్ ఫ్యాక్టరీస్ పెట్టుకొనేందుకో బాండ్సు కావాలంటేనో, లేక మరొక కారణం వల్లనో తీసుకొనవచ్చును. కాని ఆ advantage జమీందార్లకు ఎందుకు వదలాలి? ప్రభుత్వానికే ఆ discretion ఎందుకు ఉండకూడదు?—ప్రభుత్వం ఈ విషయం ఆలోచించక పోవడం శోచనీయమని బాధపడుతున్నాను. ఈ చిన్న అమెండ్‌మెంటును మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను.

* శ్రీ కె వి. రంగారెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు మిత్రులు చెప్పినది వింటే "రామాయణము అంతా విని రామునకు సీత ఏమి కావాలి?" అన్నట్లు ఉన్నది. వారు విన్న నేను చెప్పిన విషయాలన్నీ విని, అంగీకరించి, ఈ రోజున శోచనీయంగా ఉన్నదని చెప్పడం నాకు శోచనీయముగా కనపడుతున్నది. Final award అయిన తరువాత వారికి ప్రభుత్వము బాండ్సు రూపముగా గాని, నగదు రూపముగా గాని యిచ్చే అవకాశము ఉన్నది. Payment కొరకు ప్రభుత్వము నియమాలు చేయవచ్చునని చట్టములో ఉన్నది. నియమాలు చేశాను. బాండ్సు యివ్వవచ్చును, నగదు యివ్వవచ్చును. నిర్బంధంగా బాండ్సు యిచ్చే అధికారము ఉన్నది. అది రెండు మూడేళ్ల తరువాత అయిపోతుంది. ముందు వారికి సౌకర్యాలు కలిగించి, తరువాత తొలగిస్తే అది ఎంత బాధాకరంగా ఉంటుందో, అనౌచిత్యంగా ఉంటుందో మిత్రులు ఆలోచించుట లేదు. నిన్న ఈ విషయాలు [illegible] పేమెంట్ కొరకు బాండ్సు వారి యిష్టము మీద [illegible] భంగము కలిగించుట న్యాయము కాదు కాబట్టి బాండ్సు [illegible] బాండ్సు తీసుకొనుటకు కొందరు యిష్టపడి [illegible] అమెండ్‌మెంట్ తెచ్చాము. ఇప్పుడు బాండ్సు తీసుకొంటే, వారికి 10 సంవత్సరములు అయిన తరువాత డబ్బు దొరుకుతుంది. [illegible] ఉన్నది.

ఇంటరిమ్ పేమెంట్ బాండ్సులో యివ్వడం వల్ల ప్రభుత్వం విముక్తి చెందుతుంది. గౌ॥ సభ్యులు కూడ, బాండ్సు రూపములో యిస్తేనే బాగుంటుందని చెప్పారు. బాండ్సు రూపములో యివ్వవచ్చునని నియమాలు చేశాము. కనుక సభ్యుల అమెండ్ మెంట్ వాపసు తీసుకొని ప్రభుత్వ అమెండ్ మెంట్ అంగీకరించాలని కోరుతున్నాను.

*Mr. Speaker:* The question is:

"In line 18 of clause 11 after the words 'on receipt of such application the Government' insert the words 'on its own discretion'."

The amendment was negatived.

* *Sri G. Yellamanda Reddy:* I beg to move:

"In sub-section (2) of section 54-AA inserted by this clause delete the words 'shall carry interest at the rate of three per cent per annum'."

*Mr. Speaker:* Amendment moved.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు ప్రతిపాదించిన సవరణద్వారా ఏభై, అరవై లక్షలవరకు బాండ్సు ఇంటరిమ్ పేమెంట్ క్రింద యివ్వబోతున్నారు. వాటికి వడ్డీ తీసివేస్తే బాగుంటుందని యీ అమెండ్ మెంట్ యిచ్చాను. వడ్డీ తీసివేయుటకు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— అంగీకరించుటలేదు.

*Mr. Speaker:* The question is:

"In sub-section (2) of section 54-AA inserted by this clause delete the words 'shall carry interest at the rate of three per cent per annum'."

The amendment was negatived.

* *Sri Pillalamarri Venkateswarlu:* I beg to move:

Add the following proviso at the end of sub-section (3) of section 54-AA:

'Provided that the total amount paid either in the form of bonds or cash since the date of notification shall not exceed 3/4 of the amount estimated under section 54-A of the Principal Act ' "

*Mr. Speaker*: Amendment moved.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, జమిందార్లకు ఇచ్చే కాంపెన్సేషన్ basic annual sum మీద ఊహించి యిస్తున్నాము. ఊహించి యిచ్చేటప్పుడు, అసలు నిర్ణయించబడే basic annual sum కంటే ఎక్కువ ఉండవచ్చును. ఈ basic annual sum నిర్ణయం చేయడానికి యింకా ఏ రెండు మూడు సంవత్సరములు పట్టుతుందో తెలియదు. ఊహించి యిచ్చేటప్పుడు ఒకవేళ వారికి ఎక్కువ యిచ్చిఉంటే దానిని మరలా రాబట్టుకొనవలసి యుంటుంది. ఆస్తి బాగా ఉన్న జమీందార్లనుంచి రాబట్టుకొనవచ్చును. కాని కొందరు తమ ప్రాపర్టీని పెళ్ళాం, బిడ్డలపేర అన్యాక్రాంతముచేస్తే, వారినుంచి ప్రభుత్వమునకు మరలా రావలసినది రాబట్టుకొనుటకు వీలుండదు. ఇప్పుడు ఊహించి ఇచ్చే మొత్తము ఎక్కువ వున్నట్లయితే, ఆస్తి లేనివారినుంచి మరలా రాబట్టుకొనుట ఎట్లా ? అందువల్ల వారికి ఇప్పుడు ఇవ్వబోయేదానిలో 3/4 యిస్తే బాగుంటుందని, అందుకు యీ అమెండ్‌మెంట్‌ను అంగీకరించవలెనని కోరుతున్నాను.

శ్రీ కె. వి. రంగారెడ్డి :— ఒప్పుకొనుట లేదు.

*Mr. Speaker*: The question is :

"Add the following proviso at the end of sub-section (3) of Section 54-AA :

'Provided that the total amount paid either in the form of bonds or cash since the date of notification shall not exceed 3/4 of the amount estimated under section 54-A of the Principal Act.' "

The amendment was negatived.

*Mr. Speaker*: We shall now take up Government amendments.

*Sri K. V. Ranga Reddy*: I beg to move:

(1) "In sub-section (1) of section 54-AA inserted by this clause, after the words 'undertaking not to receive' insert the words 'or to receive a proportionate amount of'."

(2) "In sub-section (1) of new section 54-AA inserted by this clause for the words 'Second Amendment' substitute the word 'Amendment'."

(3) "In sub-section (1) of new section 54-AA for the figure '1959' substitute the figure '1960'"

(4) "In sub-section (3) of new section 54-AA inserted by this clause for the word 'Estate' substitute the word 'person'."

(5) "In sub-section (3) of new section 54-AA for the word 'Estates' substitute the word 'persons'."

(6) "In sub section (4) of new section 54-AA for the words 'the bonds' substitute the word 'bonds'."

*Mr. Speaker*: Amendments moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

(1) "In sub-section (1) of section 54-AA inserted by this clause, after the words 'undertaking not to receive' insert the words 'or to receive a proportionate amount of'."

(2) "In sub-section (1) of new section 54-AA inserted by this clause for the words 'Second Amendment' substitute the word 'Amendment'."

(3) "In sub-section (1) of new section 54-AA for the figure '1959' substitute the figure '1960'."

(4) "In sub-section (3) of new section 54-AA inserted by this clause for the word 'Estate' substitute the word 'person'."

(5) "In sub-section (3) of new section 54-AA for the

(6) "In sub section (4) of new section 54-AA for the words 'the bonds' substitute the word 'bonds' "

The amendments were adopted.

*Mr. Speaker*: The question is:

"That Clause 11, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 11 as amended was added to the Bill.

*Mr. Speaker*: There is an amendment standing in the name of Sri M. Rajeswara Rao to Section 67 of the Principal Act. The hon. Member is not in the House.

అయినా ఒక ప్రిన్సిపుల్ చెబుతున్నాను. ఒక యాక్టు సవరణ చేసినపుడు, ఏ సెక్షన్ సవరణ చేస్తున్నారో, ఆ సెక్షన్‌లోని వివిధ భాగాలకు అమెండ్‌మెంట్స్ ఇవ్వవచ్చును. అంతేతప్ప, కొత్త సెక్షన్స్‌కు అమెండ్‌మెంట్స్ ఇవ్వటానికి వీలు లేదు. అయితే ఒక రాజ్యంయొక్క చట్టము ఇంకొక రాజ్యముమీద విస్తరింపజేస్తే మాత్రం, వాళ్ళకు యావత్తు చట్టము ఆలోచించుకోటానికి పునరాలోచించుకోటానికి అవకాశం వుండాలని మనం ఇదివరకు అనుకొన్నాము. మనం ఆంధ్రప్రాంతపు చట్టము తెలంగాణా ప్రాంతానికి వర్తించేటప్పుడు, తెలంగాణాప్రాంతపు చట్టము ఆంధ్రప్రాంతానికి వర్తించేటప్పుడు అన్ని క్లాజులకు పునర్విచారణ కొరకు సవరణలు తీసుకు రావచ్చునని అనుకొన్నాము. అంతేగాని ఒక చట్టములోని కొన్ని సెక్షన్స్‌ను సవరణ చేస్తున్నప్పుడు ఆ సెక్షన్స్‌కు సంబంధించిన వివిధ భాగాలకు మాత్రమే అమెండ్‌మెంట్స్ ఇవ్వాలిగాని, కొత్త సెక్షన్స్‌కు సవరణలు పెట్టటానికి వీలులేదు. ఇది మామూలు కన్వెన్షన్.

## Clauses 12 & 13.

*Mr. Speaker*: The question is:

"That Clauses 12 & 13 do stand part of the Bill."

The motion was adopted.

Clauses 12 and 13 were added to the Bill.

Clause 1.

*Sri K. V. Ranga Reddy*: Sir, I beg to move :

(1) "In clause 1 delete the word 'Second'."

(2) "In clause 1 for the figures '1959' substitute the figures '1960'."

*Mr. Speaker* : Amendments moved.

(Pause)

*Mr. Speaker* : The question is :

(1) "In clause 1 delete the word 'Second'."

(2) "In clause 1 for the figures '1959' substitute the figures '1960'."

The amendments were adopted.

*Mr. Speaker* : The question is :

"That Clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 1 as amended was added to the Bill.

Preamble.

*Sri K. V. Ranga Reddy* : Sir, I beg to move :

"In the enacting formula for the word 'Tenth' substitute the word 'Eleventh'."

*Mr. Speaker* : Amendment moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

"In the enacting formula for the word 'Tenth' substitute the word 'Eleventh'."

The amendment was adopted.

*Mr. Speaker*: The question is:

That the Preamble, as amended, do stand part of the Bill.

The motion was adopted.

The Preamble as amended, was added to the Bill.

*Sri K. V. Ranga Reddy*: I beg to move:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1959, be read a third time and passed."

*Mr. Speaker*: Motion moved.

(Pause)

*Mr. Speaker*: The question is:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Second Amendment) Bill, 1959, be read a third time and passed."

The motion was adopted.

*The House then adjourned till Nine of the Clock on Friday, the 19th February 1960.*